18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 29 సెప్టెంబర్ 2024 | పేజీలు 16

# పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలి

**జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్:**



అక్టోబర్ 1వ తేదీన జిల్లాలో పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం గురించి డిఆర్డిఏ పిడి, డిపిఓ, ఆర్డీఓలు, ఎల్డిఎం, ఏపీఎంలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకు జిల్లాలో పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పెన్షన్ మొత్తానికి సంబంధించి బ్యాంకుల్లో నగదును అందుబాటులో పెట్టుకోవాలని, సంబంధిత అధికారులు ముందుగానే పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకు పెన్షన్ పంపిణీ చేపట్టేం దుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి వేగం తగ్గించకుండా సకాలంలో పెన్షన్ల పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపడుతోందని, గ్రామ, మండల స్థాయిలో అధికారులు పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ల

మిగతా 3లో

# ఇది రెడ్డి కాని రెడ్డి హాం.. రెడ్డి లీలలు

## కలవారిని నమ్మించే చీటింగ్‌లోనే చీటర్

- అధికార ముఖ్య నేత అనుచరుల అభయహస్తం
- పోలీసుల అదుపులో ఉన్నట్లు అనుమానాలు?
- కాజేసిన సొమ్మే రూ.కోట్ల లో పలువురికి తాయిలాలుగా..
- కొందరు పోలీసుల సహకారం పై కూడా అనుమానం

# హా..మ్యాన్!

**కథనం 1**



సూపర్ మ్యాన్, హీ మ్యాన్, స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ అని చిన్నపిల్లలు చెబుతూ ఉంటే వినేవాళ్ళం.. అయితే అనంత జిల్లాలోని నగర కేంద్రానికి అతి చేరువలోని ఓ నియోజకవర్గంలో నకిలీ, చీటింగ్ వ్యవహారాలకు కేరాఫ్ గా పెట్టుకున్న హా.. మ్యాన్ (పేట్ నేమ్ ) రెడ్డి గాని ఈ హాం.. రెడ్డి అనే వ్యక్తి ప్రస్తుతం చాలా ఫేమస్ అయ్యాడని తెలిసింది. అయితే ఇతను ఎందులో ఫేమస్ అయ్యాడబ్బా అని కాసింత 'మేజర్ న్యూస్' నిశిత పరిశీలన చేయగా కలవారిని నమ్మించి చీటింగ్ లోనే తలదన్నే ఛీటర్‌గా అధికార ఓ ముఖ్య నేత అనుచరుల అభయాస్తాలతో ఎందరో అమాయకులైన ఉన్నవారిని నకిలీ కరెన్సీ, నకిలీ బంగారం, రిజర్వ్ బ్యాంకులో రూ.వేల కోట్లు ఉన్నాయని దానికి టాక్స్ కట్టాలని ఆ టాక్స్ కడితే ఊహించిన డబ్బు కోట్లలో వస్తుందని ఎందరినో నమ్మిస్తూ మరిందరినో వంచించాడని తెలిసింది.

**ఉరవకొండ, మేజర్ న్యూస్**

03 పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ చేతన్

## సకాలంలో అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్

# పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :**

శ్రీ సత్యసాయి జిల్లాలో కొన్ని వేల ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ధర్మవరం, పుట్టపర్తి ఆర్డిఓలు భాగ్యరేఖ, వెంకట శివ సాయి రెడ్డిలతో కలిసి ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి నిర్వహించని వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఫ్రీ హెూల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ జరిగిన కొన్ని ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ఒకటో తేదీలోపు రిపోర్ట్‌లను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పునఃపరి శీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.



ధర్మవరంలో

# రచ్చ..రచ్చ!

- కూటమిలో చిచ్చు రగిల్చిన కమిషనర్ నియామకం
- కమిషనరు అండగా నిలిచిన మంత్రి సత్యకుమార్ టీడీపీ శ్రేణుల ఆగ్రహం....
- బీజేపీ కార్యాలయం ఎదుట టీడీపీ ధర్నా
- టీడీపీని ఇబ్బందులుపెట్టిన కమిషనర్‌కు ఎలా సహకరిస్తారు
- మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకుని వ్యతిరేకంగా నినాదాలు చేసిన శ్రేణులు

04

## కోరుకున్న స్థానాల్లో అనుచర గణాలు

- ఎక్కడి వారు అక్కడే ఇదేమి బదిలీ?
- ఆ సార్‌కు నచ్చకుంటే సుదూర ప్రాంతాలకే
- ముఖ్య అధికారి డైరెక్షన్లో సునామీని తలపించేలా అవినీతి
- అనంత పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ ఆధారంగా అక్రమాల లింకులు
- కన్నీటి వేదనలో స్వోప్ కేసు ఉద్యోగులు
- ఇది పబ్లిక్ హెల్త్ అండ్ ఎంఈ డిపార్ట్మెంట్ లో జరిగిన గోల్మాల్ బదిలీలు

మిగతా 2లో



## నారాయణ అటు కాస్త చూడండి..!

# బ్రహ్మాజీ ఇదేం పని!?



సినిమా హీరో విజయ్ నటించిన తుపాకీ సినిమా చాలామంది చూసే ఉంటారు. ఈ సినిమాలో ఏ విధంగా అయితే టెర్రరిస్టులు ఒక చైన్ లింకుల స్లీపింగ్ సెల్స్ గా మారి దేశాన్ని అంతం చేయాలని భావించినట్లుగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కొందరు పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఒక చైన్ లింక్‌గా కొందరు ఇంజనీర్లు తయారై అవినీతి, అక్రమాలతో మొత్తం వ్యవస్థని నాశనం చేస్తున్నారని తెలిసింది.

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్:**

సొంత శాఖ ఉద్యోగుల నుండే పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో చైన్ లింక్ అవినీతి వ్యవహారం నడుస్తున్నదన్న బలమైన ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వం ఏదైనా ఉన్నతంగా చొరబడిన ఆ ఇంజనీర్లు కొందరు వారి అనుంగు శిష్యులను అనుచర గణాన్ని కీలకమైన మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల్లోకి పంపించి అక్కడ ఇక్కడ చక్రం తిప్పుతున్నారని తెలిసింది. ఏ ప్రభుత్వం ఉన్నా అవినీతికి పాల్పడే ఆయా



## విజయవంతంగా ముగిసిన రాప్తాడు నియోజకవర్గ స్కూల్ క్రీడా పోటీలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు అనంతపురం రూరల్ రాప్తాడు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారుల స్కూల్ గేమ్స్ పోటీలు శనివారం ముగిసాయి. పలు క్రీడా విభాగాలకు సంబంధించి దాదాపు 350 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పిడీ కేశవమూర్తి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు సర్పంచ్ తిరుపాల్, పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ లక్ష్మీదేవి, ఎంఈఓ మల్లికార్జున హాజరయ్యారు. పీడీలు రవితేజ రెడ్డి, నాగమణి, నాగవేణి, సీనియర్ క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సాయిప్రసాద్ నల్లప్ప కేశవయ్య రోజారమణి మేరీ పాల్గొన్నారు.

## కనేకల్, మాల్యం మీదుగా ఉరవకొండకు యధావిధిగా బస్సు సర్వీసులు

**కనేకల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం డిపో నందు ఉరవకొండ చార్ట్ తిరుగు సర్వీసులు కనేకల్ నుండి మాల్యం మధ్యగల నదిలోని రోడ్డు తిరిగి వేయడం వలన ఆ రూట్ లోని బస్సులు నేడు ఆదివారం యధావిధిగా తిరుగుతాయని రాయదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకటన తెలియజేశారు. ఉరవకొండ చాట్ నందు తిరుగు సర్వీసుల కండక్టర్లు మరియు డ్రైవర్లు పై విషయం దృష్టిలో ఉంచుకొని విధులకు హాజరు కావలసిందిగా తెలియజేశామన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందరాజులు ఆధ్వర్యంలో మాల్యం ప్రభాకర, శరభన గౌడ, అశోక్ కుమార్, కలే కుర్తి, లాలెప్ప దగ్గరుండి వేదవతి హగిరి పై పైపులు వేసి తిరిగి మట్టినీ పరిచి యధావిధిగా రోడ్డును మరమ్మత్తులు చేయించారు. ఆదివారం నాడు యధావిధిగా కనేకల్ నుండి వేదవతి హగిరి మీదుగా మాల్యం మీదుగా ఉరవకొండకు ఆర్టీసీ బస్సులు తిరగడం వలన ప్రజలకు కనేకల్ నుండి మాల్యం కు వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల ఆటోలో వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ మట్టి రోడ్డు వేయడం వలన ప్రజలు ఆనందం వ్యక్త పరిచారు.

### రేబిస్ వ్యాధి సోకకుండా

## అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రేబిస్ వ్యాధి జంతువుల ద్వారా వ్యాపిస్తుందని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన అంతర్జాతీయ రేబిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. రేబిస్ వ్యాధి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని చెప్పారు. ముఖ్యంగా పిచ్చికుక్క, పిల్లి, గుర్రం లాంటి జంతువులు కరవడం లేదా పుండ్లు పై నాకడం వల్ల రేబిస్ వైరస్ మనుషుల శరీరంలోకి ప్రవేశించి వ్యాధిని కలుగచేస్తుందని అవగాహన కల్పించారు. కాబట్టి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు నీటితో శుభ్రంగా కడిగి టీచర్ తో చురక వేయాలని, దాంతోపాటు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పిల్లలను కుక్కలకు, పిల్లలకు దూరంగా ఉంచాలని తెలిపారు. అనంతరం ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్ స్వర్ణలత, స్టాప్ నర్సులు సునీత, కుమారి బాయ్, ఫార్మాసిస్టు మంగమ్మ, ఎల్. టి రాణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



### నారాయణ అటు కాస్త చూడండి..!!

# బ్రహ్మాజీ ఇదేం పని!?

⏩ మొదటి పేజీ తరువాయి

సంబంధిత పాలకులతో చేతులు కలిపి విచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు రూ.కోట్లలో అవినీతి చేసినట్టు తెలిసింది.

### ఈసారి బదిలీల్లోనూ కోరుకున్న స్థానాల్లో అనుచర గణాలు

అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనాథ్ రెడ్డి ( పక్కా వైసిపి ) దాదాపు 13 ఏళ్లు అనంతపురంలో తిష్ట వేసి, తన ప్రధమ శిష్యుడైన రామ్మోహన్ రెడ్డి పబ్లిక్ హెల్త్ ఈఈ, గతంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జిగా ఎస్ఈ గా ( ఇతని ఎస్ఆర్ చూస్తే అంతే సంగతి) రెండు చోట్ల విధులు నిర్వహించి న భూతో నా భవిష్యత్తు అనేలా అవినీతినే తలదన్నాడు. మొదటి ఉద్యోగం తాడిపత్రిలో ఎన్ఎంఆర్ అని తెలిసింది. అక్కడినుండి ఇలా ఓ రేంజ్ లో రాజకీయంగా బాగా ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని పట్టుకొని ఉన్నత అధికారిగా ఎదిగిపోయాడని తెలిసింది. ఇలా ఇద్దరు కలిసి పబ్లిక్ హెల్త్ అండ్ ఎంఈ డిపార్ట్మెంట్లోని డిప్యూటీ ఈఎన్సీగా ఉన్న బ్రహ్మాజీతో ( ఇతని ఉద్యోగమే కింద నుండి అడ్డదిడ్డంగా పదోన్నతులతో ) చేతులు కలిపి వారంతా ఒకటై అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ కార్యాలయం కేంద్రంగా ఈ అవినీతి తంతు సాగించారని తెలుస్తోంది. అదే శ్రీనాథ్ రెడ్డి ఇక్కడి నుండి ఇటీవలే మొత్తం ఇంజనీర్ల కు సంబంధించిన ఉద్యోగుల బదిలీలలో చక్రం తిప్పి ఆ వచ్చిన సొమ్మును ఎరగా కొందరు ఉన్నత అధికారులకు చూపించి చీఫ్ ఇంజనీర్ గా ఆయనకు నచ్చిన చోటికి వెళ్లారని తెలిసింది. ఆయనకు పై స్థాయిలో ఉన్న సంబంధాలు, పరిచయాలతో ఎప్పుడు పడితే అప్పుడు ఆయన అనుచర గణానికి బదిలీల బ్యాన్ సమయంలో కూడా ఆయనకు కావాల్సిన ఇంజనీర్లకు కావాల్సిన చోట సీట్ల కేటాయింపు చేశారన్న బహిరంగ విమర్శలు వినిపించాయి. వీరిలో అధికమంది తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారే. ఈసారి బదిలీల్లోనూ వారు కోరుకున్న స్థానాల్లోకే మార్పు జరగడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎక్కడి వారు అక్కడే ..
### అనుంగు శిష్యులకు కావాల్సిన చోట బది"లీలలు

తాడేపల్లి గుంటూరు కేంద్రంగా పీహెచ్ అండ్ ఎంఈ డిపార్ట్మెంట్లో జరిగిన డిప్యూటీ ఇంజనీర్ల బదిలీలలో చాలావరకు గోల్మాల్ జరిగినట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. **అనంతనగరంలోని ఆ ఇద్దరు ఇంజనీర్లను పక్కన పక్కనే..** ఎన్. సత్యనారాయణ అనంతపురం పబ్లిక్ హెల్త్ నుండి అనంతపురం నగరపాలక సంస్థకు, వి.జ్యోతి అనంతపురం టిట్కో నుండి అనంతపురం పబ్లిక్ హెల్త్ కు.. ఈ రెండు బదిలీ ఉత్తర్వులే ఈ బదిలీల్లో గోల్మాల్ జరిగినట్లు స్పష్టంగా చెబుతున్నాయి. ఇవే కాక వై. రాంప్రసాద్ రెడ్డి అనంతపురం మున్సిపాలిటీ నుండి తాడిపత్రి మున్సిపాలిటీకి, తాడిపత్రిలో పనిచేసే సుబ్బయ్యను అనంతపురం మున్సిపాలిటీకి వేయడం చూస్తే ఇవేమైనా మ్యూచువల్ బదిలీలా అని మరికొందరు ఇంజనీర్లు విమర్శిస్తున్నారు. ఇక రాంప్రసాద్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలు అన్ని ఇన్ని కాదు ఈయన ఏకంగా రూ.కోట్లలోనే నగరపాలకలో అవినీతి చేశారన్నది సొంత పాలక వర్గమే విమర్శించింది. ఇదే కాక ఏం రాజేష్ కడప మున్సిపాలిటీ నుండి అనంతపురం మున్సిపాలిటీ వేశారు. ఈయనకు ఇక్కడికి రావడానికి ఎలాంటి ఎమ్మెల్యే లెటర్ లేదు, ఇష్టం లేనప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన వేరే ఇంజనీర్ అక్కడికి పోకుండా ఈ ఉత్తర్వులు వేసినట్లు తెలిసింది. ఎందుకంటే ఇక్కడ గతంలో అవగాహన ఉన్న ఇంజనీర్లను వేస్తే అవినీతి బయటపడే అవకాశం ఉందని భావించి ఇలా వేశారని తెలుస్తుంది. అదేవిధంగా జి చంద్రశేఖర్ కడప మున్సిపాలిటీ కి వేశారు. అది కూడా రాజేష్ ఉన్న ప్లేస్ లోకి మ్యూచువల్ బదిలీల పద్ధతిలో. మరొకరు జి. మనోహర్ రెడ్డి ఎమ్మిగనూరు మున్సిపాలిటీ నుండి కర్నూలు మున్సిపాలిటీ వేశారు. డి. శేఖర్ అనంతపురం మున్సిపాలిటీ నుండి పబ్లిక్ హెల్త్ పుట్టపర్తికి, ఓ నాగభూషణ రెడ్డి ఆదోని మున్సిపాలిటీ నుండి నంద్యాల మున్సిపాలిటీకి, జి నరసింహమూర్తిని పుట్టపర్తి నుండి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కు అది కూడా డి. శేఖర్ ప్లేస్ లోకి.. డి. రవీందర్ రెడ్డి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ నుండి తాడేపల్లి ఈఎన్సీ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ లోకి ( మొత్తం వీరందరు ఒక చైన్ లింకుగా ఏర్పడి ఆ ముగ్గురు తో కలిసి పనులు చక్కబెట్టడానికి ఇక్కడి నుండి అక్కడికి ) అదేవిధంగా వై.రాము, డి. రసూల్ బదిలీలు డోన్ నంద్యాల మున్సిపాలిటీ. ఇలా ఈ బదిలీలన్ని క్షుణ్ణంగా ఆ శాఖ మంత్రి నారాయణ పరిశీలన చేస్తే ఇందులో జరిగిన బదిలీల గోల్మాల్ స్పష్టంగా అర్థం అవుతుందనీ సొంత శాఖ ఉద్యోగులు గుప్పుమంటున్నారు. ఒక టీం గా చైన్ లింకుగా ఏర్పడి టిడిపి ప్రభుత్వంలో వైసీపీకి చెందిన వీరంతా మళ్లీ అవినీతిలో చక్రం తిప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

### ఏఈఈ పదోన్నతుల్లో మహిళలకు అన్యాయం..
### అవినీతి 'రెడ్డి' ఉద్యోగులకు పెద్దపీట

పబ్లిక్ హెల్త్ అండ్ ఎంఈ డిపార్ట్మెంట్లో ప్రస్తుత ఈఎన్ సీని మౌనంగా ఉండే కీలుబొమ్మగా మార్చి ఆయనకు ఈ బదిలీలు పదోన్నతుల విషయం ఏమీ తెలియదు. కేవలం డిప్యూటీ ఈఎన్ సీ బ్రహ్మాజీ మొత్తం అంతా తానై భారీ అవినీతి అవకతవకలకు ఆజ్యం పోషాడని తెలిసింది. అందులో భాగంగానే అదే విభాగానికి చెందిన ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు )లుగా 6 మందికి పదోన్నతి కల్పించగా అందులో నలుగురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు కావడం విశేషం. వీరిపై కూడా భారీ స్థాయిలో అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ నలుగురు కాక మరో ఇద్దరు ఆ ముగ్గురి ఆనంగు శిష్యులు అస్మదీయులైన బాబావలి అంజలి కుమార్కు ఏఈఈ గా పదోన్నతి కల్పించారు. మహిళా రోస్టరు రిజర్వేషన్ ను తుంగలో తొక్కి.

### ఏఈఈగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రెడ్డి విషయానికి వస్తే

ఆదోనిలో ఇతను ఏఈగా పనిచేసే సమయంలో కలుషిత నీరు సరఫరా చేసిన కారణంగా ఆ ప్రాంతంలో ఓ ఇద్దరు చనిపోయారు, మరికొందరు ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. అయినా ఈ ఉద్యోగిపై ఎలాంటి చర్యలు కాదు కదా కనీసం ఒక మెమో కూడా ఇవ్వలేదని తెలిసింది. అలాంటి వ్యక్తికి ఎందరో సీనియర్ ఏఈ లు ఉన్నప్పటికీ ఈయనకి మాత్రమే ఏఈఈ గా పదోన్నతి కల్పించారనీ తెలుస్తోంది. ఈ సంఘటన జరిగిన సమయంలో అప్పుడు ఆ ప్రాంతంలో ఫిట్టర్ గా పనిచేసిన విజయరాజు ( ప్రస్తుతం నగరపాలక సంస్థలో ఏఈగా పనిచేస్తున్నాడు) పలువురి వద్ద ఇదే విషయం కార్యాలయంలో చర్చించినట్లు కనిపించింది. ఎంత అవినీతి చేసినా తమకు ఆ ముగ్గురితో ( పై ఉన్నత అధికారులైన బ్రహ్మాజీ, శ్రీనాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ) ఉన్న సంబంధాల కారణంగా ఎవరు ఏమి చేయలేరు అన్న భావనతో ఇలా ఇష్టం వచ్చిన విధంగా ఉద్యోగం చేస్తున్నామని చెప్పుకుంటున్నట్లు వినిపించింది. ఇక ఇందులోని బాబావలి గురించి పెద్దగా చెప్పనవసరం లేదు. మహిళా రిజర్వేషన్ కోట స్థానంలో ఈయనకు ఏఈఈ గా పదోన్నతి కల్పించారనీ తెలుస్తుంది. ఈయన సైతం నగరపాలక లో డి ఈ చంద్రశేఖర్ తో కలిసి పెండింగ్లో ఉన్న కమర్షియల్ వాటర్ టాక్స్ పన్నులను రూ, కోట్లలోనే వసూలు చేసి వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి.

### వీరందరూ ఒకేత్తైతే ప్రస్తుతం నగరపాలక సంస్థలో డీఈగా పనిచేస్తున్న దాక్షాయణి రూటే సపరేటు.

ఈమె చేసే అవినీతి చూస్తే అందరూ నోరు వెళ్ళబెట్టుకోవాల్సిందే పని చేసిన చోటల్లా ఆమె పెడుతున్న దొంగ బిల్లులు చూసి వద్దన్నారు దండాలు పెట్టి పొమ్మన్నారు. అది గుంతకల్లు కావచ్చు, రాయదుర్గం కావచ్చు, ధర్మవరం కావచ్చు, ఆఖరికి డోన్ లో ఓ మంత్రి రెండు చేతులతో నమస్కారం పెట్టి పంపించి ఉండవచ్చు. అంతటి ఘన చరిత్ర ఉంది ఆ డిఈ దాక్షాయనీకి ఇలా ఆ ముగ్గురి ఆనంగు శిష్యులు అవినీతి అక్రమాల భాగోతన్ని మరింత లోతైన తాజా సమాచారంతో ఇందులోని అవినీతి లింకులను ఆ ఇంజనీర్లు ఎక్కడెక్కడ ఏం మేరకు అవినీతి చేశారు అన్నది పాఠకులకు తెలియజేస్తాము.

### డి. సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు

## మద్దతుగా ప్రత్యేక మహా హెూమం,ఉపవాస దీక్ష

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక మహా హెూమం మరియు ఉపవాస దీక్ష కార్యక్రమం నిర్వహించారు. జనసేన అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ టీటీడీ శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయమై రాష్ట్ర శ్రేయస్సు కొరకు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గుత్తి పట్టణం జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో స్వామి వారికి విశిష్ట పూజలు, ప్రాయశ్చిత్త హెూమం మరియు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాస దీక్షను జనసేన శ్రేణులు చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన బాధ్యుడు వాసగిరి మణికంఠ, గుత్తి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ, గుత్తి జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, టౌన్ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు, జనసేన పార్టీ మండల జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి మిద్దె ఓబులేసు మండల ప్రధాన



కార్యదర్శి శ్రీ రామచంద్ర ఖాదర్ మండల కార్యదర్శి శ్రీ వంశీ ధనుంజయ, గద్దల కార్తీక్, అఖండ భాష, ఆముదాల రమేష్, జే రంగా, బేసినేపల్లి మురళి నాయక్, ఉబిచర్ల, హస్సేన్ భాష, జింక హేమంత్ జనసేన పార్టీ వీర మహిళలు హేమలత, కవిత, సునీత జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, కసాపురం నందా, గాజుల రఘు, కథలగెరు అంజి, నాగరాజు, సుబ్బయ్య, మల్లీ, లారెన్స్, మధు, సతీష్ ఎన్డిఏ కూటమి నాయకులు, హిందూ ధార్మిక సంస్థల పెద్దలు, వివిధ కుల సంఘం నాయకులు, వివిధ దేవాలయ కమిటీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బెలుగుప్ప మండల వ్యాప్తంగా "మన ఇల్లు - మన గౌరవం"

## పాల్గొన్న అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమాన్ని అధికారులు, టిడిపి నాయకులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బెలుగుప్ప సచివాలయం కార్యాలయము నందు లేఅవుట్ అధికారులుగా ఎంపీడీవో రామచంద్ర, ఈఓఆర్డీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో హౌసింగ్ ఏ ఈ శివారెడ్డి సర్పంచ్ సాలిబాయి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పంచాయతీ సెక్రెటరీ వెంకటేశులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు అనంతరం అధికారలు, నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఇప్పటివరకు మంజూరులో ఉన్న గృహాలను అక్టోబర్ నెల ఆఖరిలోపు తీరుమట్టం మరి ఇంటి పైకప్పు నిర్మించుకున్న ఇంటిని పూర్తిగా నిర్మించాలని అలాగే మిగిలిన గృహాలన్నీ మార్చి 2025నాటికి నిర్మాణం పూర్తి చేయుటకు ప్రభుత్వం వారు నిర్దేశించారని తెలిపారు. మండల స్థాయిలో మండల అధికారులు ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహకారముతో లబ్ధిదారులకు సహకారం అందించి, లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం చేపట్టాలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, ఇండ్ల నిర్మాణం తో పాటు మురుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు వందరోజుల లక్ష్యం కింద మండలంలోని క్యాటగిరీ లేఅవుట్లలో ఉన్న 210 ఇండ్లను మరియు ఇల్లు స్థలాలు కలిగే ఉన్న 350 ఇళ్లను మార్చి లోపల పూర్తి చేయాలని ఇప్పటివరకు మొదలుకాని ఇండ్ల నిర్మాణాలు వెంటనే మొదలు పెట్టాలని తెలిపారు. అలాగే గుండ్లపల్లి లేఔట్ అధికారి పి ఆర్ ఏ ఈ సుధాకర్ మరియు గంగవరం లేఔట్ అధికారి తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో యలగల వంక, బ్రాహ్మణపల్లి గ్రామ లేఅవుట్ అధికారులు ఏపీఎం ఆంజనేయులు ఏపీవో సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సకాలంలో బిల్లులు అందిస్తాం... ఇంటి నిర్మాణాలు పూర్తి చేయండి

## జిల్లా వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు కుష్బూ కొఠారి




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఆగిపోయిన తమ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, సకాలంలో బిల్లులు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ శాఖ ఉపాసంచాలకురాలు కుష్బూ కొఠారి, తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా, హౌసింగ్ ఏఈ అశ్వర్థ తెలిపారు. మన ఇల్లు ... మన గౌరవం లో భాగంగా పట్టణంలోని కొలిమి లేఔట్ లో శనివారం ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉరవకొండ లోని లేఔట్లలో బి ఎల్, ఆర్ ఎల్, ఆర్ సి దశల్లో ఆగిపోయిన ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు 2025 మార్చి లోపు పూర్తి చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఆర్ ఎల్, ఆర్ సి దశల్లో ఆగిపోయిన ఇంటి నిర్మాణ పనులను 2024 అక్టోబర్ నెలలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆగిపోయిన ఇంటి నిర్మాణాలను త్వరితగతన పూర్తి చేయాలని, లేదంటే ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు అందించే బిల్లులు ఆగిపోతాయని గుర్తు చేశారు. ఇల్లు పూర్తి చేసేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని, అలాంటి వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రూ 35 వేల రుణం బ్యాంకుల నుంచి మంజూరు చేయిస్తామని భరోసా కల్పించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.30వేలు అందచేస్తామని తెలిపారు. బిల్లుల చెల్లింపుల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఆందోళన వద్దని, దశల వారి నిర్మాణాలకు బిల్లులు సక్రమంగా తమ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు. దీంతో కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభిస్తామని అధికారులకు తెలిపారు. సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## 'మన ఇల్లు మన గౌరవం' అవగాహన సదస్సు

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలోని మన ఇల్లు మన గౌరవం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన నివాసములను లబ్ధిదారులు వెంటనే ఇండ్లు నిర్మించుకోవాలని శనివారం లబ్ధిదారులతో అవగాహన సదస్సు కార్యక్రమం హౌసింగ్ అధికారులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి, హౌసింగ్ డిఇఈ, యం హనుమప్ప, ఎంపీడీవో కార్యాలయం నుండి ఏవో నాగభూషణ్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్ తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధిదారులుగా అందించే సహాయ సహకారాల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇంటిని నిర్మించుకోవాలని, ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా సహాయాలు అందజేస్తామని, లబ్ధిదారులంతయు ఇంటి పునాది నుండి నిర్మించుకోలేని వారు కూడా తొందరగా ఇంటి పని మొదలు పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల బిల్లులను మంజూరు చేస్తామని తెలిపారు. 2024-25 సంవత్సరం మార్చి నెల లోపల ప్రతి ఒక్కరూ ఇండ్లు నిర్మించుకోవాలని నిర్మించుకున్న వెంటనే ప్రతి బిల్లు వెంటనే లబ్ధిదారులకు మంజూరు చేస్తుందని అధికారులు లబ్ధిదారులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త చిన్న, బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సామ్రాట్ కే.బి. మధుకు డాక్టరేట్ ప్రదానం చేసిన అమెరికన్ విస్ డమ్ పీస్ యూనివర్సిటీ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మానవ సేవయే మాధవ సేవా అని గుర్తెరిగి గత నలభై సంవత్సరాలుగా జన చైతన్య స్రవంతి వ్యవస్థాపకులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా, రాష్ట్ర, జాతీయ,నాయకులుగా మానవ హక్కులను పరిరక్షిస్తూ పెదపిల్లకు గుఱ్ఱం జాషువా జయంతి, వర్ధంతి సందర్భంగా స్కూల్ బట్టలు, పుస్తకాలు, పెన్నులు, ప్రదానం చేస్తూ, వీధి బాలలను, స్కూల్ వదిలేసిన పిల్లలను స్కూల్లలో చేర్పిస్తూ సామాజిక సేవ చేస్తూ, యస్సి వర్గీకరణ లో అనేక కులాలకు సమన్యాయం జరుగలేదని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ తమ హక్కులు సాధించే విధంగా పనిచేస్తూనే, సమాచార హక్కు ఐక్య వేదిక ద్వారా సాధికారత గ్రామ స్వరాజ్యం కోసం సమయపాలన, అధికారులలో నిజాయితీ, పారదర్శకత, ఉండే విధంగా, లంచగొండి తనం రూపు మాపే విదంగా చైతన్యం చేస్తూ ఆశ్రయ సంస్థ ద్వారా, బ్లైండ్, అనాథ పిల్లలకు తనవంతు సేవచేస్తున్న సామ్రాట్ కే. బి. మధుకి ఏ.డబ్ల్యూ, పి.యూనివర్ సిటీ ద్వారా సోసియల్ సర్వీస్ సేవా గౌరవ డాక్టరెట్ గుర్తింపు అవార్డును ఏ.ఐ.సి.ఏ ఆర్గనైజేషన్ సంయుక్తంగా అందజేశారు. గౌరవ డాక్టరెట్ అవార్డు గ్రహీత సామ్రాట్ మధు మాట్లాడుతూ ముందుగా ఏ.డబ్ల్యూ.పి. యూనివర్ సిటీ యాజమాన్యంకు మరియు ఏ. ఐ.సి.ఏ ఆర్గనైజేషన్ వారికి ఆవాలుషన్ బోర్డు డైరెక్టర్, రిజిస్ట్రార్, నోటరీ పబ్లిక్ అడ్వాకెట్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పంపిణీ త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను నంబర్ వన్ స్థానంలో నిలపాలన్నారు.

### విస్తృతంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



జిల్లాలో విస్తృతంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మండల, నియో జకవర్గ ప్రత్యేక అధికారుల ప్రమే యం 100 శాతం ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, క్షేత్రస్థాయిలో శానిటేషన్ వర్కర్లు, పంచాయతీ సెక్రటరీల జాబితా తయారు చేసుకోవాలని, వారికి జాకెట్, క్యాప్ అందించాలని, అన్నిచోట్ల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని మండలాలలో 10 ప్రాంతాలను, మున్సిపాలిటీలలో 20 ప్రాంతాలను క్లీన్లినెస్ టార్గెట్ యూనిట్స్ ని గుర్తించాలని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో షానిటేషన్ కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉన్న నిధులతో కొనుగోలు చేయాలన్నారు. ఈవేస్ట్ పాలసీ ప్రకారం ఈవేస్ట్ ఎప్పటికప్పుడు తొలగింపు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైల్వే పరిధిలో, స్వయం సహాయక సంఘాల పరిధిలో కూడా స్వచ్ఛతా హీ సేవ యాక్టివిటీలను చేయాలన్నారు. మండల స్థాయిలో, మున్సిపాలిటీ, పిహెచ్సి స్థాయిలో శానిటేషన్ వర్కర్లకు హెల్త్ క్యాంపులను నిర్వహించాలన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిపేలా అధికారులు పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్డిఏ పిడి ఓబులమ్మ, ఆర్డీఓలు, ఎంపీడీవోలు, ఎల్డిఎం, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హా... మ్యాన్ !!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇలా కొన్ని ప్రాంతాల్లో ఆ ఘనుడు చేసిన యవ్వారాలు వెలుగులోకి వందకు వెయ్యి.. వెయ్యికి లక్ష ఇస్తే వస్తుందని మాయమాటలు పలువురు వద్ద లక్షలు కాదు కోట్లలోనే లాబింగ్ చేసి మోసం చేయడం ఒక ఎత్తు అయితే, ఈ డబ్బు మార్పిడి సమయంలోనే అనుకూల కొందరు పోలీస్ సిబ్బందికి సమాచారం ఇతనే అందించి పట్టించడం అందులో వాటా తీసుకోవడం మరో కోణం.

### ఇతను వేసే వల.. చేసిన మోసాలు కొన్నింటిని ఒకసారి పరిశీలిస్తే..

ముందే అనుకున్న ప్రణాళిక మేరకు నేత వద్ద బలంగా ఉన్న ఆ అనుచర గణం ఏ వ్యక్తి దగ్గర దండిగా డబ్బు ఉంది, ఏ విధంగా ఆ వ్యక్తిని లోబరుచుకొని మోసం చేయాలి అన్నది ముందే ఈ రెడ్డి గాని హాం.రెడ్డి వద్ద అందరూ కలిసి ఓ తీర్మానానికి వచ్చిన తర్వాతే మోసాలు ప్రారంభిస్తారని తెలిసింది. అందులో భాగంగానే నెల్లూరులోని బుచ్చిరెడ్డి పాలెం, చెన్నైలో, కర్నూల్‌లో నకిలీ కరెన్సీ, నకిలీ బంగారం అందించి ఎందరినో మోసం చేశాడని తెలిసింది.

### ఓ ముఖ్య నేత అనుచరుల అభయహస్తం?

అనంతరం జిల్లాలోని అది సమీప నియోజకవర్గ ప్రాంతానికి చెందిన వారి ముద్దు పేర్లు ఇలా రో.. రాజు, ఛీ ఛీ.. రీ రెడ్డి, బుష్ గాడు, ఫ్లూట్ మాస్టర్, పాముదొర, ఓ అధికార పార్టీకి చెందిన కీలక ముఖ్య నేత చాటున ఆ..హా..మ్యాన్ కు అన్ని చూసుకుంటామంటూ అభయమిస్తూ మరింత తప్పుడు పనుల దిశగా ప్రోత్సహిస్తున్నారని తెలిసింది. ఈ గ్యాంగ్ లోని ఛీ ఛీ రీ గానీ వ్యవహారం వింటే ఎవరైనా అదేదో విరిగేటట్టు కొట్టాలనిపించే వ్యవహారం అతనిది. ఇతనికి ఆ పాలు అంటే చాలా ఇష్టమట. ఇటీవల ఓ వివాహిత వద్ద అసభ్యంగా ప్రవర్తించి చీవాట్లు పెట్టించుకున్నాడని తెలిసింది. అయితే ఈ వ్యవహారం ముఖ్యనేతకు తెలిసినా ఈ ఆ ఛీ ఛీ రీ గాన్నే వెనకేసుకొచ్చాడనీ వినికిడి. ఈ టీంలోని మరో ఇద్దరు ఆ నియోజకవర్గంలోని ఆ కొండ ప్రాంతాల్లో బాగా ఫేమస్ అని తెలిసింది. ఎక్కడ ఆ కొండల్లో ముక్క తిరిగేయాలన్నా ఫ్లూట్ వీరుడు, మాయప్ప లు ఉండాల్సిందేనని వీరి వ్యవహార శైలిపై ఓసారి ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధి సోదరుడు సీరియస్ అయ్యారని కూడా తెలిసింది. అయితే ప్రస్తుతం రెడ్డి గాని రెడ్డి హాం.. రెడ్డి ఓ ప్రాంతంలోని పోలీసుల అదుపులో ఉన్నారని తెలిసింది. మరి ఆయనతో సంబంధాలు ఉన్న ఆ అనంగు పోలీసులు ఆయన్ను గతంలో మాదిరిగానే కాపాడి వారి అవసరాలకు వాడుకుంటారా? అన్నది తెలియాల్సి ఉంది. మరో కథనంలో "పాలు కావాలా నాయనా.." ఈ బ్యాచ్ లోని ఛీ ఛీ రీ గానీ లీలలు, హా..మ్యాన్ కు చెందిన మరిన్ని విషయాలను పాఠకులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాము.

# ధర్మవరంలో రచ్చ..రచ్చ!

- కూటమిలో చిచ్చు రగిల్చిన కమిషనర్ నియామకం
- కమిషనరుకు అండగా నిలిచిన మంత్రిసత్యకుమార్.. టీడీపీ శ్రేణుల ఆగ్రహం....
- బీజేపీ కార్యాలయం ఎదుట టీడీపీ ధర్నా
- టీడీపీని ఇబ్బందులుపెట్టిన కమిషనర్‌కు ఎలా సహకరిస్తారు
- మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకుని వ్యతిరేకంగా నినాదాలు చేసిన శ్రేణులు





**ధర్మవరం మేజర్ న్యూస్:**

ధర్మవరం మున్సిపల్ కమిషనర్ నియామకం ఎన్డీఏ కూటమిలో చిచ్చును రగిల్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు గడవకనే వారి మధ్య అభిప్రాయ బేదాలు మొదలు కాగా కాస్తా కమిషనర్ నియామకంతో వారి మధ్య విభేదాలు ముదిరి పాకాన పడటమే కాకుండా అది కాస్తా రచ్చకుదారి తీసింది.గత ప్రభుత్వ హయాంలో వైసీపీకి పూర్తిగా అనుకూలంగా వ్యవహరించి అవినీతి అక్రమాలకు పాల్పడిన కమిషనర్ మల్లికార్జునపై అప్పట్లో తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అదే అదికారి మంత్రి సత్యకుమార్‌యాదవ్ నియామకం చేయడంతోపాటు కమిషనర్కు అండగా నిలబడడంతో టీడీపీశ్రేణుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంతేకాకుండా ధర్మవరం కమిషనర్ గా మల్లికార్జున కొనసాగుతారని అతనికి మంచి అధికారిగా పేరుండటం వల్లనే ధర్మవరం అభివృద్ధి కోసం ఏరి కోరి తీసుకువచ్చానని ఓటు వేసి గెలిపించిన ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొనడంతో టీడీపీ శ్రేణుల్లో ఒక్కసారి ఆగ్రహావేశాలు భగ్గుమన్నాయి. దీంతో ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశానికి కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారని తెలుసుకున్న టీడీపీ శ్రేణులు బారీఎత్తున అక్కడికి చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ ధర్నా దాదాపు రెండుగంటల పాటు జరిగింది. దీంతో బారీగా వాహన రాకపోకలు స్తంబించిపోయాయి. మున్సిపల్ కమిషనర్ గో బ్యాక్ వైసీపీ కి తొత్తుగా వ్యవహిరించిన కమీషనర్ వెంటనే వెళ్లి పోవాలని, టీడీపీ వారికి వైసీపీ కండువాలు వేయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కమిషనర్ ఇక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ నినాదాలు మిన్నంటాయి. డీఎస్పీ శ్రీనివాసులు,వన్టన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప,ప్రభాకర్ తోపాటుపలువురు ఎస్ఐలు అక్కడికి చేరుకుని టీడీపీ శ్రేణులకు నచ్చచెప్పడానికి ప్రయత్నించిన వారు ససేమిరా అన్నారు. ఆ బాదలు ఏమిటో గత ప్రభుత్వ హయాంలో కమిషనర్ మల్లికార్జున రూపంలో అనుభవించామని ఆయన ధర్మవరంనుంచి వెళ్లిపోయే వరకు ధర్నాను విరమించేది లేదంటూ బీష్మించారు. టీడీపీ నాయకులు ఎల్ నరేంద్రచౌదరి మంత్రి సత్యకుమార్యాదవ్ సంప్రదింపులు జరిపారు.

అయినా కూడా టీడీపీ శ్రేణులు వినకపోవడంతో స్వయాన మంత్రిసత్యకుమార్యాదవ్ టీడీపీ శ్రేణుల వద్దకు వచ్చి కమిషనర్ నియామకం తన చేతిలో లేదని ఏదైనా ఉంటే పెద్దాయన(చంద్రబాబు నాయుడు)తో మాట్లాడుకోవాలని చెప్పడంతో మరింత ఆగ్రహోదగ్రులయ్యారు. కష్టపడి గెలిపిస్తే మాకు ఇచ్చే బహుమానం ఇదేనా అంటూ మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. కాన్వాయ్ను ముందుకు కదలనివ్వకపోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని మంత్రికి అడ్డుగా నిలబడటంతో చివరికి కార్యక్రమాలు రద్దు చేసుకుని అనంతపురంకు వెళ్లిపోయారు.

## టీడీపీని వేధించిన కమిషనర్‌కు ఎలా సహకరిస్తారు..

**: టీడీపీ శ్రేణులు:**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ కండువా కప్పుకుంటేనే మీ పనులు చేసి పెడతా అంటూ తీవ్ర చిత్రహింసలకు గురిచేయడమేకాకుండా మున్సిపల్ ఎన్నికలలో ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్లను కూడా వేయకుండా అడ్డుకున్న వ్యక్తి కమిషనర్ మల్లికార్జున అన్నారు. మున్సిపల్ రిజర్వు స్థలాలతో పాటు టీడీపీ హయాంలో పేదలకు ఇచ్చిన 7వేల ఇంటిపట్టాలను రద్దు చేసి వైసీపీవాళ్లకు పం చిపెట్టిన అవినీతి పరుడు కమిషనర్ అన్నారు. అటువంటి వ్యక్తికి వత్తాసు పలకడం విచారకరమన్నారు. రాత్రింబవళ్ల కష్టపడి ఓటర్ల కాళ్లు పట్టుకుని ఓటు వేయించి గెలిపిస్తే నీవు ఇచ్చే బహుమానాలు ఇవేనా అంటూ మంత్రికి శాపనార్థాలు పెట్టారు.




### భక్తుల మనోభావాలను

# దెబ్బతీయాలనే కుట్ర

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**మద్దతు తెలిపిన గుమ్మనూరు నారాయణ**

**గుత్తి, మేజర్ న్యూస్ :** భక్తుల మనోభావాలను దెబ్బతీయడానికే మాజీ ముఖ్యమంత్రి జగన్ మేహన్ రెడ్డి ప్రభుత్వం కుట్రపన్నుతుందని జనసేన నియోజకవర్గ నాయకులు మణికంఠ టిడిపి గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ విమర్శించారు. కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాద లడ్డూ తయారీ లో జరిగిన అపచారనికి ప్రాయశ్చిత్తంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు సంఘీభావం తేలుపుతూ శనివారం గుత్తి ఆర్‌యస్ లోని శ్రీ హరిహర పుత్ర అయప్ప స్వామి వేంకటేశ్వర అలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వేంకటేశ్వర స్వామి అర్చకులు సతీష్ స్వామి అర్చన మహామంగళహారతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ ఆవరణలో జనసేన నాయకులు తో గణపతి హెూమం చేపట్టారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ మద్దత్తు పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీనే సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి తోనే పేట్టుకున్న మాజీ సీయం జగన్ రెడ్డి కు పతనం మెదలై రాష్ట్రంలో 11సీట్లకే పరిమితమైందన్నారు. రాభోయే కాలంలో అయనకు పుట్టగతులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అద్యుక్షులు పటిల్ సురేష్, వెంకటేశు, పట్టణ కార్యదర్శి గోరంట్ల నాగయ్య రాయల్, బీజేపీ జిల్లా నాయకులు అకుల శ్రీనివాసులు, టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్థివలి, టీడీపీ నాయకులు ప్రతాప్, రమేష్ తో పాటు జనసేన నాయకులు, టిడిపి నాయకులు, భక్తదాదులు తదితరులు పాల్గొన్నారు.

# తొలగని ప్రతిష్టంభన..

- పండగపూట 112 మంది ఉపాధ్యాయులకు వేతనాల వెతలు
- కొలిక్కిరాని కూడేరు ఎంఈఓ 1 ఇంచార్జ్ నియామకం...
- 6వ తేదీకైనా వేతనాలు అందేనా..?
- ఆర్జెడి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న అయ్యవార్లు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

దసరా పండగపూట కూడేరు మండల పరిధిలోని ఉపాధ్యాయులకు పరేషాన్ తప్పేలా లేదు. గత వైసిపి ప్రభుత్వం లో వేతనాల వేతలకు అలవాటు పడిన ఉపాధ్యాయులు ఈ మధ్యనే ఐదవ తేదీ లోపు జీతాలు తీసుకుంటూ సంబరపడుతున్నారు. అయితే ఇంతలోనే కూడేరు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మరోసారి వేతన కష్టాలు ఎదురవుతున్నాయి. ఇక్కడ మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన చంద్రశేఖర్ ఇటీవలే ఏసీబీ దాడుల్లో చిక్కుకొని సస్పెండ్ అయ్యారు. ఈ సంఘటన జరిగి వారం పది రోజులు గడుస్తున్న ఇంతవరకు ఇంచార్జ్ ఎంఈఓ గా ఎవరిని నియమించలేదు. అయితే ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డి కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించాలని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ ఆయన వ్యక్తిగత




కారణాలవల్ల ఈ బాధ్యతలను తీసుకునేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. వెంటనే ఇతర ప్రధానోపాధ్యాయులు లేదా పొరుగున ఉన్న మండలాల ఎంఈఓలలో ఒకరిని ఇన్చార్జ్‌గా ఈపాటికి నియమించి ఉంటే పండగ సమ యంలో ఒకటి లేదా రెండవ తేదీలో 112 మంది ఉపాధ్యాయులకు సమయానికి జీతాలు జమ అయ్యేవి.

### డిఈఓ నిర్లక్ష్యమో... ఆర్జెడి అలసత్వమో..?

జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యమో.. కడప ఆర్జెడి అలసత్వమో తెలియదు కానీ.. ఇంతవరకు కూడేరు ఎంఈఓ 1 ఇన్చార్జిని నియమించలేదు. దీంతో పలువురు ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఇంచార్జ్ ఎంఈఓ ని నియమిస్తే ఆరవ తేదీ కైనా వేతన బిల్లులు జమ అయ్యే అవకాశం ఉంటుందని ఎదురుచూస్తున్నారు. ఆర్ జె డి ఆదేశాల కోసం అయ్యవారు ఎదురుచూస్తున్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు ఆచరించి, స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం



పల్లకిలో ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు

ఆలయ ముఖ మంటపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## యస్వీ డిగ్రీ,పిజి కళాశాలకు ఆల్ ఇండియాస్థాయిలో ఐదవ ర్యాంక్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : న్యూ ఢిల్లీలో జరిగిన ఎడ్యు స్కిల్స్ వర్చువల్ ఇంటర్న్‌షిప్ ర్యాంకింగ్స్ 2024 లో ఎడ్యు స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రోగ్రాంలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలకు ఆల్ ఇండియా ఐదవ ర్యాంక్ సాధించింది. ప్రశంస పత్రాన్ని ఏఐసీటిఈ మినిస్ట్రీ అఫ్ ఎడ్యుకేషన్ వారి చేతుల మీదుగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి శనివారం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా .సి.సోమశేఖర రెడ్డి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ఇంటర్న్‌షిప్స్ చేయడం వల్ల ఈ ర్యాంక్ లభించిందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మకమైన ర్యాంక్ దక్కడంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ .ఎ.వి .ప్రసాద్ ,వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు ,ఎ.వో ఎ.శ్రీనాథ్ ,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సచివాలయాల కార్యదర్శుల విలీనంతో ఇబ్బందులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ కార్యదర్శులు (గ్రేడ్-5)ను అవగాహన లేకుండా ఎంపీడీవో లాగిన్‌లో చేర్చడం వల్ల ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న గ్రేడ్ 1 నుంచి 5 పంచాయితీ కార్యదర్శులకు ప్రతి మండలంలోనూ జీతాలకు ఇబ్బందులు తలెత్తుతాయని పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలోనే 1004 పంచాయితీలు ఉన్నాయని, ఇందులో గ్రేడ్ 1 నుంచి 4 వరకు పంచాయితీ కార్యదర్శులు దాదాపు 605 మంది ఉన్నారన్నారు. సచివాలయ కార్యదర్శులు (గ్రేడ్-5)లు 512 మంది ఉన్నారన్నారు. మొత్తం 1004 గ్రామ పంచాయితీలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాల కార్యదర్శులు మొత్తం 1117 మంది ఉన్నారని, ఇంకా 73 మంది అధికమవుతారని తెలిపారు. వీలీనం తరువాత గ్రామ సచివాలయ కార్యదర్శులను ఎంపీడీవో లాగిన్‌లో చేర్చడంలో వల్లన పాత పంచాయితీ కార్యదర్శులకు ప్రతి మండలంలో ఇద్దరు నుంచి, ముగ్గురికి జీతాలు సమస్య ఏర్పడుతుందని, ప్రభుత్వం ఈ విషయం పై పునరలోచించి పాత పంచాయితీ కార్యదర్శులకు అన్యాయం జరగకుండా అవగాహనతో శాస్త్రీయంగా విలీనం చేయాలని రాష్ట్ర పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య వర్ల శంకర్ ఉన్నతాధికారులను కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఇంజనీర్‌కు సన్మానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రారెడ్డి కు 48వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు నేతృత్వంలో శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి తాడేపల్లి రాష్ట్ర రాజధాని ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వైసీపీ నాయకుల పూజలు.. నిరసన



నల్లమాడ, మేజర్ న్యూస్: కలియుగ దైవం తిరు మల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లడ్డూ ప్రసాదాలలో కల్తీ జరిగిందన్న ప్రచారం నిర్వహిం చడం నిరసనగా శనివారం మండల కేంద్రంలోని శ్రీరామ దేవాలయంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొని రామాలయంలో పూజలు నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకి మంచి బుద్ధి కల్పించాలని దేవుని కోరారు. ఈ కార్య క్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ నవరాత్రి ఉత్సవాలకు జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, నగర అధ్యక్షులు బాబురావుకు ఆహ్వానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించే నవరాత్రుల ఉత్సవాలకు ఆహ్వా నం పలుకుతూ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఆహ్వాన పత్రికను అందజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా జరుపుకునే దేవి నవరాత్రుల వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు రొల్ల భాస్కర్, సుంకర రమేష్, గోల్డ్ భాష, కృష్ణ కుమార్, చంద్రశేఖర్ సీఈవో భాస్కర్ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు ఇండ్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**- ఇల్లు నిర్మాణాలు మొదలు పెట్టని వారికి నోటీసులు ఇవ్వండి- మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి, మేజర్‌న్యూస్ :** ఇంటి పట్టాలు మంజూరైన లబ్దిదారులు 6 నెలల్లోపు (మార్చి నెలాఖరుకు) ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. శనివారం పట్టణ సమీపంలోని 34వ వార్డు, ఆర్డీఓ కార్యాలయం ఎదుట సర్వే నెంబరు 96,97,98 లేఓట్లలో గతంలో ఇళ్లు మంజూరైన లబ్దిదారులతో హౌసింగ్,మున్సిపల్, రెవెన్యూ అధికారులు లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగానే పలువురు లబ్దిదారుల తమ ఇంటి నిర్మాణాలను ఆగిపోవడానికి గల కారణాలు, తమ సమస్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ కాలనీలో మొత్తం 4404 ఇల్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో వివిధ దశలలో ఇళ్లు ఉన్నాయని, ఇంకా 954 మంది లబ్దిదారులకు కనీసం ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. వీరికి సంబందించి కొందరు అనర్హులు, రాజకీయ నాయకుల ఉన్నారని, ఈ 954 మందికి మున్సిపల్, రెవెన్యూ అధికారులు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అప్పటికి స్పందించకపోతే వెంటనే పట్టాను రద్దు చేయాలని సూచించారు. గత ప్రభుత్వం ఇచ్చిన మొత్తం అమౌంట్ చాలడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే లబ్దిదారులకు సిమెంటు రవాణా ఖర్చులు కోసం ప్రభుత్వమే వారికి దగ్గరకు వచ్చేలా హౌసింగ్ ఉన్నాతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, అలాగే ఇంటి నిర్మాణాల సమీప ప్రాంతంలో ఇసుక డంప్ ఏర్పాటుకై కృషి చేస్తామని తెలిపారు. వచ్చే నెలలో మళ్లీ ఇక్కడే సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో పేదలకు టిడ్కో ఇల్లు మంజూరు చేశారని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక డబ్బు చెల్లించినా వారికి కాకుండా, వారే లబ్దిదారులకు ఎంపిక చేసి, డబ్బు కట్టిన వారికి అన్యాయం చేశారని, త్వరలోనే వారికి కూడా న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వచ్చే నెలలో టిడ్కో లబ్దిదారుల సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరికీ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం, మా ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిరణ్‌కుమార్, హౌసింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఫయాజ్, అల్ఫామున్తఫా, రంగారెడ్డి, తెదేపా పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, ఆయూబ్‌ఖాన్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

**సివేజ్ ప్లాంట్ ఏర్పాటుకై ఎమ్మెల్యే కందికుంట భూమిపూజ**

మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్లలోని సర్వే నెంబరు 41 నందు 5 ఎకరాలలో రూ. 24.58కోట్లతో ఏర్పాటు కానున్న సివేజ్ ట్రీట్మెంట్‌కు సంబందించి ప్లాంట్ ఏర్పాటుకై శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభుని ఆలయంలో అనంతపురం నృత్య విద్యార్థుల ప్రతిభ

**- శ్రీ నృత్య కళానిలయం సంధ్యా మూర్తి శిష్య బృందంను అభినందించిన అనంత పద్మనాభ స్వామి ఆలయ అధికారులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని శ్రీ నృత్య కళా నిలయం నాట్యాచార్యులు సంధ్యా మూర్తి శిష్య బృందం కేరళలోని తిరువనంతపురంలో ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం లో,అతుక్కుల్ అమ్మవారి దివ్య సన్నిధిలో సుమారు నాలుగు గంటల పాటు నృత్య నిరాజనం సమర్పించారు. భారతదేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన, ప్రాచీన రాజులు కట్టించిన మహత్యం కలిగిన శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో నృత్య నీరాజనం చేయడం పిల్లల యొక్క పూర్వజన్మ సుకృతమని అనంత తొలి శాస్త్రీయ నృత్య అధ్యాపకురాలు సంధ్య మూర్తి తెలిపారు. రెండు రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు శ్రీ నృత్య కళానిలయం విద్యార్థులు శ్రద్ధ, దివ్యశ్రీ, నా కావ్య, హస్విత మహాలక్ష్మి, ఉపాశ్య సాయి, మోక్షిత, లాస్య ప్రియ, ఇషిక ప్రియ లు భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శన చేసి కేరళ సంగీత అభిమానులను అలరించారని తెలిపారు. అలాగే సంగీత విభావరి కార్యక్రమంలో హరినామ సంకీర్తనలు, కర్ణాటక శాస్త్రీయ సంగీత గీతాలను సంధ్య మూర్తి, నాగమ్మ, వనమాల, భారతి, శోభ, మంజుల, గీత,లు ఆలపించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనిధి రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారులు ప్రశంసా పత్రము జ్ఞాపకలతో అందరిని సత్కరించి, ప్రత్యేక దర్శనంతో శ్రీవారి దర్శనానికి ఏర్పాటు చేశారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి**




తనకల్లు, మేజర్ న్యూస్ : గర్భవతులు, బాలింతలు పోషకాహారాలు తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చీకటిమాని పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవ కార్య క్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి నాగమల్లేశ్వరి మాట్లా డుతూ అంగన్వాడి కేంద్రాలలో లభించే పౌష్టికాహారాలు ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్భవతులు బాలింతలు, కిషోర్ బాలికలు, పౌష్టికా హారం పై వాటి ప్రాధా న్యతపై అవగాహన కల్పించారు. గర్భవతి బాలింత దశలో తల్లులకు పోషకాహార ప్రాధాన్యత చాల ప్రముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ సమ తుల ఆహారాన్ని తీసుకుంటూ, పరిశుభ్రత పాటించి ఆరోగ్యమైన జీవన శైలిని అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గంగ రత్నమ్మ, సూప ర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ రఫీ మున్నీ సా పద్మావతి, గందోడి వారి పల్లి సెక్టార్, కొక్కంటి సెక్టార్ అంగన్వాడి కార్య కర్తలు, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పట్టణంలోని సాంఘిక సంక్షేమ బిసి సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు శనివారం ఆ రెండు వసతి గృహాలను స్థానిక పిహెచ్సి వైద్యురాలు ముని చంద్రిక సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి విచారించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులు, రక్తహీనతపై అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థులకు కంటి జబ్బుల పై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏదేని అనారోగ్యం పరిస్థితులు ఏర్పడినప్పుడు మీ హాస్టళ్లకు అతి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, వార్డెన్ కుర్షిద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్‌కు
# వారే వెన్నెముక



**-పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగిన మంత్రి సత్య కుమార్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవ నిరతిని మంత్రి కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం జె.ఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు ఏర్పాటుచేసిన దుస్తులు మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవి. మీ సమర్థవంతమైన పనితీరు వల్లనే మన పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల సంక్షేమం మరియు అభివృద్ధిపై మునుపటి కంటే మరింత దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పని చేస్తూ అమూల్యమైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు ఎస్. సాలమ్మ, ఎం పెద్ద నాగప్పల కాళ్లు కడిగారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు కేశవా, పార్థ, సంసన్, బిజెపి నాయకులు జింక రామాంజనేయులు, డోలా రాజారెడ్డి, డి చర్లపల్లి నారాయణస్వామి, జింక చంద్ర, గోట్లూరు చంద్ర సాకే ఓబులేష్, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై
# మంత్రి సత్యకుమార్ సమీక్ష



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీయే కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, పట్టణ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించడం, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం ప్రధానంగా చర్చకు వచ్చిన అంశాలుగా పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా కోసం సక్రియమైన ప్రణాళికలు రూపొందించడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. అలాగే, పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చురుగ్గా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంతేకాక, ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు మరియు ఇతర సంబంధిత విభాగాలతో సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. పట్టణ ఆదాయ వనరుల పెంపు పై దృష్టి సారించాలి, ఇది అభివృద్ధికి ఎంతో సహాయపడుతుంది అని ఆయన అన్నారు. ఈ సమావేశం ద్వారా, మంత్రి అభివృద్ధి పనుల సులభత కోసం కొత్త మార్గదర్శకాలు అందించాలని ఆశించారు. పట్టణ ప్రజల జీవితశైలిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్ కౌంటర్ ,రికార్డుల నిర్వహణ, లాకప్ గదులు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్లో పట్టుబడి ఉన్న వాహనాలు మరియు ద్విచక్ర వాహనాలు యొక్క కేసు వివరాలను ఎస్ఐ శ్రీనివాసులు ద్వారా ఆరా తీశారు. సిబ్బంది రోజువారి యొక్క విధులు పనితీరు పై తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు పై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయాలలో ముమ్మురంగా పెట్రోలింగ్ చేయడంతో పాటు గస్తీలు ముమ్మరం చేసి చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసుల పరిస్థితులను రికార్డులను క్షుణంగా తనిఖీ చేశారు. ఏటువంటి కేసులు నమోదు అవుతు న్నాయి ఆరాతీశారు. గ్రామాల్లో పల్లెనిద్ర చేయడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మట్కా, పేకాట, గంజాయి ,నాటసార తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు.

## ఉక్కు, గనులు, బొగ్గు శాఖ
# కమిటీ సభ్యుడిగా బికే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు స్థాయి కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. అందులో భాగంగా పార్లమెంటు స్థాయి ఉక్కు, గనులు, బొగ్గు శాఖ కమిటీ సభ్యుడిగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిని నియమించారు. ఈ నియామకానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ లకు బికే పార్థసారథి ధన్యవాదాలు తెలిపారు.

# తహశీల్దార్‌ను సత్కరించిన టిడిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి గోరంట్ల మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మారుతి ప్రసాద్‌ని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, పూలేరు మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, గోనివారిపల్లి మాజీ సర్పంచ్ ఉత్తంరెడ్డి, నిమ్మల శ్రీధర్ పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి.

**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రామగిరిలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలో నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు స్కిల్ కాలేజ్ మేనేజర్ నాగేంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ బి.టెక్, డిప్లొమా, ఇంటర్ చదువుకున్న లేదా డిస్ కంటిన్యూ అయినా నిరుద్యోగులు ఈనెల 29 నుండి అక్టోబర్ 10 వరకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఉచిత శిక్షణలో 5జి నెట్వర్క్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఎమ్మెస్ ఆఫీస్ స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కోర్సులను నాలుగు నెలల పాటు ఉచితంగా శిక్షనిస్తామని పేర్కొన్నారు. శిక్షణా సమయంలో ఉచిత భోజనం వసతి సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు.

.నాలుగు నెలల శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు వివిధ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు స్కిల్ కాలేజ్ ను సంప్రదించాలని తెలిపారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్యార్డ్లోగల ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం తనిఖీ చేశారు. గోదాములకు, గదులకు వేసిన సీళ్లను తెరిపించి పరిశీలించారు. అనంతరం గోదాములకు సీల్ వేయించారు. ఎన్నికలలో వినియోగించనవి, రిజర్వులలో ఉంచిన ఈవీఎంలను తరలించేందుకు ఎన్నికల కమిషన్కు లేఖ రాయాలని ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డిని కలెక్టర్ ఆదేశించాఉ. ఈవీఎం గోదాముల పక్కన పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవానలి కలెక్టర్ అధికారులకుసూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ సురేశ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు డిప్యూటీ తహసీల్దార్ మైనావుద్దీన్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హాకీ జట్టుకు క్రీడాకారిణుల ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు జారా?ండ్ రాజధాని రాంచి లో జరుగుతున్న 14 వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో సత్యసాయి జిల్లా క్రీడాకారిణి లు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన పావని. ప్రవిత, సింధు,ఎంపికై నట్లు కోచ్ హుస్సేన్ పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కోచ్ గా సత్యసాయి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హాకీ కోచ్ ధర్మవరం కు చెందిన ఎస్. హుస్సేన్ వ్యవహరిస్తున్నారు. ఎంపికైన క్రీడాకారిణి లను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్, సత్యసాయిజిల్లా అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,వైస్ ప్రెసిడెంట్ ఉదుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , అమునుద్దీన్ ,కిరణ్, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు

# ఎకరాకు 3 బస్తాలేనా?



**-815 గ్రాములకు పడిపోయిన దిగుబడి**
**-వేరుశనగ పంటకోత ప్రయోగాల్లో దిగుబడి లెక్కింపు**

**ధర్మవరం, మేజర్ న్యూస్:** మండలంలోని చిగిచెర్ల గ్రామంలో శుక్రవారం ఏఎస్ఓ రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో వేరుశనగ పొలంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. గ్రామంలోని రైతులు నరసమ్మ, కాటమయ్య పొలాల్లో వేరుశనగలో పంటకోత ప్రయోగాలు చేశారు. చుట్టుకొలత 5. 5లెక్కించగా815గ్రాములు దిగుబడి వచ్చినట్లు ఏఎస్ తెలిపారు. దీనిలెక్కన ప్రకారం ఎకరాకు 3బస్తాలే మాత్రమే రైతులకు దిగుబడి వచ్చినట్లు లెక్కించారు. ఈదిగుబడిపై జిల్లా ఉన్నతాదికారులకు నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇంకా గణనీయంగా దిగుబడి తగ్గినట్లు అధికారులు తెలిపారు. ఈ దిగుబడిచూసి రైతులు అవాక్కుయ్యే పరిస్థితి జిల్లాలో నెలకొంది. రానురాను పంట దిగుబడి తగ్గిపోతుంటే భవిష్యత్తు మా పరిస్థితి ఏమిటంటూ రైతులు ఆందోళన చెందారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఎ భార్గవ్, రైతులు చిగిచెర్ల రాఘవరెడ్డి, నంబూరిశివయ్య, శీల్లా ఆనంద్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో
# సత్తాచాటిన ధర్మవరం విద్యార్థి




**ధర్మవరం మేజర్ న్యూస్:** కేరళలో ఈనెల 22,23,24 తేదీలలో ఇండియా ఉమెన్స్ నేషనల్ వీఎన్ కే ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి జూడో పోటీలలో ధర్మవరంకు చెందిన విద్యార్తిని కురుబ గవ్వల యువసంధ్య మైనస్ 28కేజీల విభాగంలో సిల్వర్మెడల్ సాదించడం ఏపీ ఎంతో గర్వకారణమని ఎంఈఓలు రాజేశ్వరి, గోపాలానాయక్లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కొత్తపేట మ ఎన్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో ఆ విద్యార్థి గవ్వల యువసంధ్యను ఎంఈఓలు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మరో విద్యార్థిని అక్షయాని గుజరాత్లో అక్టోబరు 3 నుంచి8వతేదివరకు జరిగే స్కూలేమ్స్ జూడోపోటీలకు ఎం పికైంది. దీంతో ఆ విద్యార్థిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేరివరకుమార్, జూడో కోచ్ ఇనాయా బాషా పాల్గొన్నారు.

## నేడు రెడ్డిపల్లిలో ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి పర్యటన

నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పర్యటిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. గ్రామంలో నిర్వహించనున్న వైద్య శిబిరానికి ప్రజలు తరలివచ్చి ఉచిత ఆరోగ్య సేవలను వినియోగిం చుకోవాలని కోరారు. అదేవిధంగా తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, హాజరై ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## గుండెపోటుతో సిఐ అర్జున్ నాయక్ మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండ లానికి చెందిన సీఐ అర్జున్ నాయక్ కడప జిల్లా ప్రొద్దుటూరులో సిఐగా విధులు నిర్వ హిస్తూ గుండెపోటుతో మృతి చెందినట్లుగా ఉంది. మండలంలోని అరవ వాండ్లపల్లి గ్రామానికి చెంది న రమావత్ అర్జున్ నాయక్ మొద టగా ఆర్టీసీ కండక్టర్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి అంచలం చెలుగా ఎదిగి ఎస్సైగా విధులు నిర్వహించి సీఐగా ప్రమోషన్ పొంది త్వర లోనే డీఎస్పీగా పదోన్నతి పొందడానికి అవకాశం ఉందని, ఇంతలోనే సిఐ అర్జున్ నాయక్ మృతి చెందిన వార్త నల్లమాడలో దావ నములా వ్యాపిం చడంతో ప్రతి ఒక్కరు అయ్యో పాపం అంటూ తమ సాను భూతిని వ్యక్తం చేస్తు న్నారు. పుట్టింది చిన్న గ్రామమైన అనేక ఉన్నత స్థాయి ఉద్యో గాలు పొందా ర న్నారు. అర్జున్ నాయక్ ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారు. అర్జున్ నాయక్ మృతి పట్ల పార్టీలకు అతీతంగా స్నేహితులు, శ్రేయోభి లాషులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రైతులకు ఉలవలు పంపిణీ

### – హాజరైన మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ



మడకశిర, మేజర్ , న్యూస్ : మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ లావణ్య ఆధ్వర్యంలో రైతులకు ఉలువలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ హాజరై ఉలవలను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామం పంచాయతీ పరిధిలోని రైతులంతా ఉలువలను తీసుకొని పంట వేయాలని ఆయన రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు ,హనుమంతరాయప్ప, రాజు, అరుణ్ రెడ్డి, మల్లికార్జున ,సంతోష్, డీలర్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో వైసిపి నాయకుల ప్రత్యేక పూజలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ఇటీవల జరిగిన వివాదంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో వైయస్ఆర్సీపీ నాయకులు పెద్ద ఎత్తున పూజల నిర్వహించారు. పూజల అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాయ కులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వం హయాంలో శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ చేశారని ఆరోపించడం తగదన్నారు. ముఖ్యమంత్రికి, ఇండియా కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించినట్లు వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ చౌదరి, సర్పంచులు బాబు రంగారెడ్డి తో పాటు నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి ,అంజనప్ప, భాస్కర్ రెడ్డి, కోలా కృష్ణారెడ్డి ,వెంకట రంగారెడ్డి,భారతి సిమెంట్ రఫీ, రామ స్వామి రెడ్డి, తోపాటు ఇతర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



బుక్కపట్నం, మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కృష్ణమూర్తిని శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినం దనలు తెలియజేశారు అనంతరం మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు పతాంజలి నీలూరి ఈశ్వర్ మండల వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు – వైఎస్ఆర్సిపి నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి లడ్డు పై రాజకీయం చేయడం చాలా దారుణం అని, ప్రత్యేకంగా జగన్మోహన్ రెడ్డి పై చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేయట్లేదని వారు తెలిపారు. ఇటు వంటి అసత్య ప్రచారాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఇప్పటికైనా మంచి బుద్ధి ఇవ్వాలని ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ని కోరుకున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి పై బురద జల్లే కార్యక్రమం మాని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి తోడ్పడాలని వారు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ ఎస్.ఎల్. ఈరలక్కప్ప , మాజీ శాసనసభ్యులు వై.టీ.ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎన్. రవిశేకర్ రెడ్డి, రంగేగౌడ్ , కౌన్సిరర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలిద్దాం.. బాలికలను రక్షిద్దాం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్న కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు బాల్య వివాహాల నిర్మూలన పై శనివారం ఐసి డిఎస్ సిడిపిఓ రాధిక అధ్యక్షతన అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభా గం సిబ్బంది ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి ప్రసన్న కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ మమత సమావేశంలో పాల్గొ న్నారు. అందులో భాగంగా బాలికలను గ్రూపులుగా విభజించి వారికి బాల్య వివా హాలు, యుక్త వయసు నందు వచ్చేటువంటి మార్పులు అధిగ మించు పద్ధతులు అమ్మాయిలకు ఎదు రయ్యే వేధింపులు అధిగమించు విధా నాలు వంటి అంశాల పట్ల అవగాహనను కల్పించారు. బాల్య వివాహాలకు సంబం ధించి ఒక ప్రతిజ్ఞను రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఉద్యోగస్తులు మీనా కుమారి వారితో కలిసి చేయించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా జరుగుతున్న సేవ కార్యక్రమాలలో (సేవా పక్వాడ్) భాగంగా శనివారం స్థానిక చౌడేశ్వరీ కాలనీలో భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎన్. అశోక్ కుమార్ ఆధ్వర్యములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథి గా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బడబగ్ని అమర దేవేంద్ర పాల్గొని ప్రతి ఒక్కరూ దేశం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, దేశాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్న మన ప్రధానికి మద్దతు ఇవ్వాలని, అలాగే బిజెపి నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి తెలుపుతూ ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కురువ పెద్దయ్య, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఆనంద్, యువమోర్చా నాయకులు తులసీ దాస్, కె.మంజునాథ్, బాలాజీ, రమేష్, కూటమి నాయకులు గడ్డం ప్రసాద్, గట్ట అశోక్, స్కూల్ ఛైర్మెన్ పూజారి శ్రీనివాసులు, లింగరాజు, శరన్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ 115వ జయంతి వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో సిపిఎం నాయకులు శనివారం స్వాతంత్ర ఉద్యమ పోరాట యోధుడు సర్దార్ భగత్ సింగ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో భగత్ సింగ్ చేసిన పోరాటం, చిన్న తనంలోనే బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన గొప్ప పోరాట యోధులు భగత్సింగ్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వివి రమణ, కుళ్లాయప్ప, శ్రీరాములు, నరసింహులు, దేవాన్ష శాంతమ్మ, శివమ్మ, అజయ్ ,శంకర, తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు.. మన గౌరవంపై అవగాహన సదస్సు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఉన్న హౌసింగ్ బెనిఫిసిరి లబ్ధిదారులతో మండల అభివృద్ధి అధికారి, జి. రఘునాథ్ సమావేశం అయ్యారు. ఈ సం దర్భంగా మండల కేంద్రంలో ఉన్న, బసాపురం రోడ్డు ఓసల్లే లేఔట్ లబ్ధిదారుల తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. పెండింగ్లో ఉన్న పనులకు సంబంధించి ఆరా తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ పరిపాలన అధికారి బలరామరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఇంజనీర్ అసిస్టెంట్ చంద్ర యాదవ్, సర్పంచ్ లక్ష్మి, తెదేపా నాయకుడు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం సచివాలయంలో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక రూపకల్పన



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని కృష్ణాపురం సచివాల యం పరిధిలో శని వారం స్వర్ణాంధ్ర 2047 గ్రామసభ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి ఎం చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఏ2047 ప్రజల దార్శనిక పత్రం పై అవగాహన కల్పించి పంచాయతీకి సంబంధించిన అభివృద్ధి కార్యక్ర మాలు , చేపట్టాల్సిన చర్యలు తదితర కార్యక్రమాల గురించి సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ హుస్సేన్ స్పెషలా ఫీసర్ ఉదయ్ మాజీ జడ్పిటిసి అప్ప స్వామి ప్రధానోపాధ్యాయుడు బాలాజీ సచివాల సిబ్బంది , అంగనవాడి కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి

## - రాబోయే మూడు నెలల్లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలు

## - అర్హులకు గృహాలు మంజూరు చేయడానికి కృషి :మంత్రి సత్యకుమార్‌యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశంలో 22 లక్షల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు చేసి సుమారు 98 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేపడుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మా వరం మున్సిపాలిటీ పరిధిలోని తుంపర్తి గ్రామం నందు మన ఇల్లు- మన గౌరవం అనే కార్యక్రమం పై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా సంవత్సరానికి 22 లక్షల మందికి గృహ నిర్మాణంలో మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఇందుకు సుమారు 98 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 32 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మిగిలినవి 40 శాతం రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టాలని తెలిపారు, ఒకొక్క లబిదారుడికి సుమారు 1,80,000 ఇంటి నిర్మాణం కొరకు రూపాయలతో అందజేయడం జరిగింది, ప్రస్తుతం నిధులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల వేల కోట్లు అప్పు ఉన్నదని తెలిపారు. సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నాడని తెలిపారు, ప్రధాన సమస్యలు అధిగమించి పేదల జీవితాలు వెలుగు నింపడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతున్న ప్రభుత్వం అన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ సచివాల ఉద్యోగస్తులు ద్వారా నిష్పక్ష పతంగా వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేయుచున్నామని తెలిపారు. ఈ కాలనీకి త్వరలో చౌకు దుకాణ ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కాలనీల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి సంబంధిత అధికారులను పర్యవేక్షణలో కార్యక్రమాలు శ్రీకారం చుట్టానని తెలిపారు, అంతకుమునుపు జి కళావతి భర్త జి మోహన్ వారి గృహ నిర్మాణాలకు మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ, రామాంజనేయులు, డోలా రాజారెడ్డి, చిట్టిబాబు, హౌసింగ్ పీడీ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం : కలెక్టర్

**అనంతపురం మేజర్ న్యూస్:** విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి శనివారం ఫ్రీహోల్డ్ చేయబడిన మరియు రిజిస్టర్ చేయబడిన భూములపై ??సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22-ఎ నుండి ఫ్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్



కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిటి ప్రభంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,399.10 ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ జరిగిన 99.679 ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ఒకటో తేదీలోపు రిపోర్ట్ లను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పునఃపరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# సీ అండ్ఐజి మిషన్ ఆస్తులపై నిగ్గు తేలుస్తాం

## - కేసులు నమోదుతో దొంగల ముఠా పరారు - ఆస్తుల విషయమై సిట్టింగ్ జడ్జితో విచారణ కోరుతాం - ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని సీ అండ్ ఐజి మిషన్ చర్చికి సంబంధించిన ఆస్తుల అక్రమాలపై నిజాలను నిగ్గు తెలుస్తామని, సెట్టింగ్ జడ్జితో విచారణ చేయించేలా కోర్టుకు వెళ్ళనున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లా డుతూ గతంలో తాను చర్చి ఆస్తుల దొంగ రిజిస్ట్రేషన్ లపై మాట్లాడడం జరిగిందని, ఇందులో దొంగలు ఎవరో, దొరలు ఎవరో తేలుతున్నట్లు తెలిపారు. వీరిపై గత వైసిపి ప్రభుత్వం లోనే బెంగళూరులో మాజీ మంత్రులతో సహా క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయ న్నారు. ఇంత జరిగిన వారికి సిగ్గు,భయం లేకుండా, ప్రజలు ఏమనుకుంటారు అన్న ఆలోచన లేకుం డా ఇప్పుడు కూడా ఇతరుల ఆస్తులను కొట్టేయాలన్నా ఉద్దేశంతో ముందుకు పోతున్నారన్నా



రు. కదిరిలో రెండు సెంట్లు చర్చి భూమిని చీటిం గ్, ఫోర్జరీ డాక్యు మెంట్ల ద్వారా రిజిస్టర్ చేసుకోవడంతో కేసు నమోదు కావడంతో ఈ దొంగ ముఠా పరార్ అయ్యారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందు లో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే తెరచాటున ఉన్నా రన్నారు. మాజీ ఎమ్మెల్యే మాత్రం తనకేంటి సంబంధ మని చెబుతున్నాడని, అన్ని బయటికి వస్తాయని ఎమ్మెల్యే కందికుంట హెచ్చరిం చారు. హిందూపురం కూడా ఒక పెండింగ్ రిజిస్టర్ చేయించా రని, కోటి రూపాయలు స్టాంప్ డ్యూటీ కూడా కట్టారని, స్టాంప్ డ్యూటీ కట్టడానికి ఇంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని , ఆయన ఖాతాలు గురించి విచారణ చేయించడంతోపాటు ఐటి అధికారులకు ఫిర్యాదు చేస్తామ న్నారు. గతంలో తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంసి అండ్ ఐ జి ఆస్తులపై క్రిస్టియన్ మైనార్టీల తరఫున విచారణ చేయించేందుకురాష్ట్ర హైకోర్టులో కేసు వేస్తామన్నారు. వ్యవ స్థలను, కోర్టులను, ప్రజలను మోసం చేసి క్రిస్టియన్ ఆస్తులను మోసపూరితంగా రిజిస్టర్లు చేయించు కున్న ప్రతి ఒక్కరిపై విచారణ చేస్తా మన్నారు. ఇప్పటికైనా తప్పులు చేసిన వారు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు. వాస్తవాలను కదిరి ప్రజలకు తెలియజేయడమే తమ ఉద్దేశం అన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

### ఎంపీ,ఎమ్మెల్యే చొరవతో లింక్‌రోడ్డు నుండి

# హైవేలోకి వాహనాలు వెళ్లేందుకు మార్గం సుగమం

## - కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, వాహనదారులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము నగరంలోని రుద్రంపేట పంచాయితీ డీమార్ట్‌కు సమీపంలోని లింక్ రోడ్డు నుండి నేషనల్ హైవే (44)లోకి వాహనాలు వెళ్లడానికి మార్గం సుగమమైంది. ప్రజలు, వాహనదారుల నుంచి అనేక మార్లు వచ్చిన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ చొరవ చూపి శనివారం నేషనల్ హైవే అధికారులతో చర్చించి వెంటనే అక్కడికి వాహనాలు వెళ్లేందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేయించారు. దీంతో ప్రజలు కళ్యాణదుర్గం బైపాస్ ఫ్లైఓవర్, రుద్రంపేట ఫ్లై ఓవర్ వద్ద ట్రాఫిక్ సమస్య కొంత తీరుతుందని, వెంటనే చొరవ చూపిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## అక్కడ ఇన్స్పిరేషన్ ఏది?

**-ప్రైవేట్ పాఠశాలల్లో కరువైన ఇన్స్పైర్**
**-విద్యార్థులనుశాస్త్ర సాంకేతిక వైపు మొగ్గుచూపడంలో యాజమాన్యం విఫలం**
**-ఇన్స్పైర్లో ఎంపికైన విద్యార్థులకు ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.10వేలు**
**-ఇన్స్పైరు నమోదుకు ఆసక్తి కనబరుస్తున్న ది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే**



**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యార్థులను పాఠశాల స్థాయిలో శాస్త్ర సాంకేతిక రం గాలలో మక్కువ చూవడం కాలక్రమేనా తగ్గిపోతోంది. విద్యార్థుల బుర్రల్లో నూతన ఆలోచనలను రేకెత్తించాల్సిన ప్రైవేటు యాజమాన్యాలు తమ బాధ్యతను విమర్శిస్తున్నాయి. అక్కడక్కడ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులు ఇన్స్పైర్ ప్రాజెక్టులకు దరఖాస్తులు చేసుకుంటున్నా ఎక్కువ భాగం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులే ఈ ఇన్స్పైర్ ప్రాజెక్టులకు దరఖాస్తు చేసుకోవడంలో ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో బివిద్యార్థులను పాఠ్యపుస్తకాలకే పరిమితం అవుతుండడంతో వారిలో సృజనాత్మక శక్తి పూర్తిగా లోపిస్తోందని మేధావులు ఆందోళన వ్యక్తం చేసే పరిస్థితి నేడు నెలకొంటుంది. సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికితీయడంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వెనుకబడిపోవడానికి ప్రధాన కారణం వారిలో బుక్కు నాలెడ్జ్ తప్ప మరో వ్యాపకం లేకుండా చేస్తున్నడం వల్లే అన్నది స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న
ఇన్స్పైర్ మానక్ విద్యావైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థులకు పంపుతున్నపాఠశాలల సంఖ్య క్రమేనా తగ్గుతోం ది ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే కొన్ని ప్రైవేటు పాఠశాలలు వెనుకంజలో ఉన్నాయి. ఇన్స్పైర్ ప్రదర్శనల సమాచారాన్నిచేరవేసి ఆసక్తిగల వారిని ప్రోత్సహించే కనీస బాధ్యతను విస్మరిస్తున్నాయి. విద్యార్థులను ప్రోత్సహించడంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలువెనుకబడ్డాయి.

### ఇన్స్పైర్ మానాక్ నమోదుకు అక్టోబర్ 15 వరకు పొడిగింపు...

విద్యార్థులలో సృజనాత్మకమైన విద్యను ప్రోత్సహించడంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు వెనుకబడ్డాయి.ఇన్స్పైర్ మానక్ నమోదుకు గడువు పొడిగింపు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిం చే ఇన్స్పైర్ మానక్ విద్యావైజ్ఞానిక నమోదు గడువును అక్టోబరు 15వ తేదీ వరకు పొడిగించింది. 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఆన్లైన్లో విద్యార్థులతో ప్రతిపాదనలు స్వీకరించేందుకు గడువు గత ఆదివారంతో ముగిసింది. అయితే ప్రాజెక్టు నమోదుకు ప్రభుత్వం మరో అవకాశాన్నికల్పిస్తూ మరోసారి నమోదు గడువును పొడిగించింది. విద్యావైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక ప్రదర్శన అంతరిక్షవైద్య ఆరోగ్య వ్యవసాయ రంగాల వారిగా నూతన ఆవిష్కరణలకు దోహదం చేసే సమగ్ర నివేధికను ఆన్లైన్లో నమోదు చేయించాల్సి ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నతపాఠశాలల నుంచి 5, ప్రాథమిక పాఠశాలల నుంచి 3 చొప్పున విద్యార్థులతో ప్రాజెక్టునివేదికలను రూపొందించాలి. ఇందుకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు గైడ్గా వ్యహరించేందుకు సైన్స్ ఉపాధ్యాయులకు బాధ్యత అప్పగించాల్సి ఉంటుంది.

### ప్రాజెక్టులో పాల్గొనే విద్యార్థులకు రూ.10,000 చొప్పున పారితోషికం..

ఇన్స్పైర్ ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులకు ప్రాజెక్టుల తయారీకి కేంద్ర ప్రభుత్వం రూ.10వేలు చొప్పున విద్యార్థులకు పారిపోసికం అందజేయనుంది. ప్రభుత్వప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలో 6వతరగతి నుంచి 10వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎంచుకున్న ప్రాజెక్టు పేరు, దాని వల్ల సమాజానికి ప్రజలకు మేలు చేసే అంశాలతో నివేధికను గైడ్ టీచర్ సహాయంతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి.

### నత్తనడకన ఇన్స్పైర్ రిజిస్ట్రేషన్లు ...

కేంద్ర ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వెలికి తీయడానికి ఇన్స్పైర్ మానక్ నిర్వహిస్తోంది. అయితే ఈ ప్రాజెక్టుపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వాటి ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేయక
పోవడమే వాటి ప్రాధాన్యత విద్యార్థులకు తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇందువల్లే రిజిస్ట్రేషన్లు మందకొడిగాసాగుతున్నట్టు తెలుస్తోంది. బట్టి సంస్కృతికి అలవాటు పడిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇలాంటి ఇన్స్పైర్ కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల రిజిస్ట్రేషన్లు మందకొడిగా సాగుతున్నట్టు తెలుస్తోంది. సత్యసాయిజిల్లాలో ఇప్పటివరకు 82 ప్రభుత్వ పాఠశాలకు గాను 318 మంది ఇన్స్పైర్ మానక్కు నమెదు చేసుకున్నట్లు విద్యాశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇందులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అధికంగా నమోదు చేసుకున్నట్టు ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## కళలు, సాహిత్యంపై అవగాహన సదస్సు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సాహితీ సాంస్కృతిక వేదిక గోరంట్ల ఆధ్వర్యంలో కళలు, సాహిత్యం, హాస్యము వల్లరి మ్యాజిక్ షో మిమిక్రీ రంగస్థల పద్యాలు సమాజ సేవ నైతిక విలువలు వంటి అంశాలపైనా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఎస్పివిఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మక కలలను వెలికి తీయడానికి ఈ గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని వక్తలు కొనియాడారు. కోగిర జయ చంద్రా రెడ్డి గారు చెప్పిన కాకి కథ, చలిమంట కథలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో కుమారి లాస్య, కుమారి గ్రీష్మ బాయిలు కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్యాలు ప్రదరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సేద్యం సినీ నిర్మాత జిఎం సురేశ్, హాస్యప్రియులు కొగిర జయచంద్ర, రంగస్థల నటులు, స్కూల్ ఉపాద్యాయులు గోటు శంకర్, కార్య నిర్వాహకులు ఉపాద్యాయులు జగదీశ్వర్, నరెద్దుల రాజారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆజాద్, బాల మోహన్, కవిత, సుహాసిని, అర్షియా, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అతిథులను సన్మానించడం జరిగింది. అలాగే నృత్యాలను ప్రదర్శించిన చిన్నారులకు జిఎం సురేష్ ఆర్థిక సహకారంతో జ్ఞాపికలతో సత్కరించారు.



## నేడు జరిగే ర్యాలీకి తరలి రండి

**- పెనుకొండ హిందూ సంఘాల నాయకులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన శక్తి వంతమైన పుణ్యక్షేత్రం భారతీయుల ఆరాధ్య కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అలాంటి తిరుమలలో స్వామివారి అత్యంత ప్రీతికరమైన పవిత్రమైన తిరుమల లడ్డు (కల్తీ) కొవ్వు పదార్థాలతో చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఆధ్యాత్మిక ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిన చేసిన సంఘటన మీద పెనుకొండ పరిసర ప్రాంతాల గ్రామాల్లో ఉన్న హిందువులందరూ ఐక్యతగా ఈ నెల 29వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు పెనుకొండ మెయిన్ బజారులో వెలిసియున్న శ్రీ ఘనగిరి లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ అర్చకులచే హిందువులందరినీ శరీర శుద్ధి చేసి అక్కడ నుండి ర్యాలీగా తోట గేరీ మీదుగా అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, తెలుగు తల్లి సర్కిల్, శ్రీకృష్ణదేవరాయ సర్కిల్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర పూజ చేసి యధావిధిగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు చేరుకుని అక్కడ స్వామివారిని క్షమాపణ అడిగి గోవింద నామాలతో ఈ కార్యక్రమాన్ని ముగిస్తుందని హిందువుల సంఘాలు ఐక్యతగా పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రాష్ట్రీయ స్వయంసేవక్ జై కృష్ణ ధర్మసేన పరిరక్షణ సమితి వినాయక ఉత్సవ కమిటీలు అందరూ పాల్గొనాలని పెనుకొండ హిందూ సంఘాలు తీర్మానం చేశారు. విశ్వ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

## ఘనగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

**-మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్నారాయణ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఘణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదం (లడ్డు) పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి నేతలు అసత్య ప్రచారాలు ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలో ఘణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం లో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ పూజలు నిర్వహించారు. మరియు పెనుకొండ నియోజకవర్గం ఐదు మండలాలకి సంబంధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## దేవునితో ఆటలాడితే ఆ దేవుడే శిక్షిస్తాడు

**- మాజి మంత్రి ఉషశ్రీ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** దేవునితో ఆటలాడితే ఆ దేవుడే శిక్షిస్తాడని మాజి మంత్రి ఉషశ్రీ తెలుపుతూ శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రత్యేక పూజ చేయించారు. పెనుకొండలోని జామీయ మసీదు వద్ద నుండి పాదయాత్ర చేసుకుంటు గుడి వరకు వెళ్ళారు. అనంతరం వెంకటేశ్వరుడి గుడిలో ప్రత్యేక పుజలు చేయించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు తిరుపతి లడ్డు పై చంద్రబాబు అనచిత వ్యాఖ్యలు చేయడం పెద్ద డైవర్షన్ అని, తిరుమలకు మా నాయకుడు జగన్ వస్తే మీ బండారం బయట పడుతుందని, మా జగన్ ఎక్కడికి వస్తానన్న కూటమి ప్రభుత్వ సియంతో సహ నాయకులందరు ఎందుకు జంకుతున్నారంటు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర బోయ కార్పోరేషన్ ఛైర్మెన్ పొగాకు రాంచంద్ర, పెనుకోండ, సోమందేపల్లి కన్వీనర్లు సుధాకర్ రెడ్డి, గజేంద్ర, సోమందేపల్లి మండల వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, జయరెడ్డి, బోయ సునిల్, సోమందేపల్లి జెడ్పిటిసి అశోక్, మారుతి, శ్రీరాములు, బాబు, డాక్టర్ బాబు, గోవిందమ్మ గారి శీనా, ఈమాంవలీ, కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా విద్యాశాఖలో అక్రమాలు కోకొల్లలు!

**– అనంతపురం జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారిణిని సస్పెండ్ చేసి అక్రమాలపై విచారణ విచారణ జరపాలి..**

**– ముఖ్యమంత్రికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా, జిల్లా విద్యాశాఖ అధికారిణిని సస్పెండ్ చేసి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని లేఖ ద్వారా కోరినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాస్ రావు, ముఖ్య సలహాదారులు ఎం .బాలన్న. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .నాగేంద్ర, గుత్తి ప్రేమనాథరెడ్డి, రమేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శేష ఫణి ప్రకటనలో తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారిణి అక్రమాలపై అనేక పత్రికలలో వరుస కథనాలు వెలువడ్డాయని తెలుపుతోంది. ఈ అక్రమాలపై డిఇఓ ను సస్పెండ్ చేసి పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్. టి. ఏ విన్నవిస్తోందన్నారు. ప్రశ్నించిన వారిని వేధించడం, ఏదో ఒక నెపంతో సస్పెండ్ చేయడం ఆమె నైజంగా తెలుపుతోందని విశధీకరించారు. ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేసి, ఆ క్రమంలో తన ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడిందని వివరించారు.రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక హక్కు అయిన భావాన్ని ప్రకటించే, అభిప్రాయం ని వెల్లడించే హక్కు 19(1)ఎ ను ఏ సందర్భం లో నైనా భంగం కల్పించడానికి వీలులేదని సుప్రీంకోర్టు తీర్పు లు ఉన్నప్పటికీ ప్రశ్నించడాన్ని జీర్ణించుకో లేక పలువురు సంఘ నాయకులపై అక్రమంగా సస్పెండ్ వేటు వేసి రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను అపహాస్యం చేశారని సోదాహరించారు.

నిధుల స్కాం స్కామ్ వెనుక ఇద్దరు నిధుల స్కాంపై కలెక్టర్ విచారణ కథనాలలో డి.సి.ఇ.బి లో రూ.31.80 లక్షల కుంభకోణం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 10 న విద్యాశాఖాధికారిణి గా అనంతపురం జిల్లాలో బాధ్యతలు చేపట్టగా అంతకుముందే అనగా డిసెంబర్ 15ననే రూ. 31.80 లక్షల వర్క్ ఆర్డర్, క్వాలిటీ ఇన్సూరెన్స్ సర్టిఫికేట్ ఉత్తర్వులు జిల్లా విద్యాశాఖ అధికారిణి పేరిటనే ఉన్నాయన్నారు. మేడం రాకనే ఉత్తర్వులు.ఇది ఎక్కడ విడ్డూరమంటూ.. మేధావులు విస్తుపోతున్నారని చెప్పారు. ఈ నిధులన్నీ పక్కదారి పట్టాయని కథనాల్లో తెలుస్తోందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి నేను వస్తున్నాను అని ముందుగానే చెప్పి ఓకే చేసిందా! అన్న అనుమానాలు సమాజంలో నెలకొన్నాయని విశ్లేషించారు. లేదా మేడం వస్తారని ముందే ఊహించి ఫేక్ ఉత్తర్వులు ఇతరులు ..సృష్టించి చక్రం తిప్పారా!, ఈ నిధులు గతి తప్పిన వైనంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. రీ ఫ్యాప్రియేషన్ లో ఇద్దరు టీచర్ల పై అతి ప్రేమ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో 7 మంది సెక్టోరియల్ రీ ఫ్యాప్రియేషన్ చేయగా ఇద్దరి ఉపాధ్యాయుల విషయంలో అతి ప్రేమలో ఉన్న అంతరార్థం బహిర్గతం కావడంతో సమాజం విస్తుపోతోందన్నారు. తన పాత స్థానం లేకుంటే ఆ మండలంలోని ప్లేస్ కు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులకు నిబంధనలకు విరుద్ధంగా అనంతపురం కూత వేట దూరంలో ఉన్న ప్లేసులు కేటాయించడం పట్ల ఉపాధ్యాయ లోకం దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా తన కోటరీ సెక్టోరియ ల్ ఆఫీసర్లుగా వచ్చేందుకు మంత్రాంగం నడిపినట్లు తెలుస్తోందన్నారు.

## అయ్యారే.. రూ.9 కోట్లు గుట్టుగా గూడు పుఠాణి..

విద్యాశాఖ అధికారిణి కి రూ.2 లక్షల విలువైన పట్టు వస్త్రాలు కథనంతో జిల్లా విద్యాశాఖ పరువు బజార్న పడిందని తెలిపారు. ప్రైవేటు చిట్లని నడిపి కుచ్చుటోపి పెట్టిన ఒక ఉపాధ్యాయునికి పరోక్ష సహకారం అందించడంలోని అంతర్యం ఇదేనా అని మేధావులు వాపోతున్నారు. డిపిసి హోదాలోనే సమగ్ర శిక్ష లోని క్లర్కులను రీ ఫ్యాప్రియేషన్ చేయాల్సి ఉండగా కలెక్టర్ కు ఫైలు పెట్టి కలెక్టర్ ను పక్కదోవ పట్టించారని తెలుపుతూ అందులోని భాగోతం లో ఫలితం డిఇఒ ది నింద కలెక్టర్ ది అని ఉపాధ్యాయ లోకం వెటకారం గా నవ్వుకుంటున్నారని చెప్పారు. ఈ భాగోతం వెనుక లోగుట్టు వ్యవహారం నడిచినట్లు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ఓపెన్ స్కూల్ విషయంలో విద్యార్థుల నుండి నిర్ణీత ఫీజు కంటే అధిక మొత్తంలో వసూలు చేశారని విద్యార్థులు గగ్గోలు పెట్టారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాల లకు స్వర్గధామంలా జిల్లా విద్య శాఖ అధికారిణి వారికి కొమ్ము కాస్తూ వ్యవహరించారని విద్యార్థి సంఘాలు తూర్పారబట్టాయి. జీవో నెంబర్ వన్ అమలు చేయకపోయినా, అనుమతులు, రెన్యువల్ లు ఇచ్చారు.ఇందులో మతలబు ఏంటో.. నిగ్గు తేల్చాలన్నారు. ఇవేక్కడ చోద్యమం అంటూ... సమాజం విస్తుపోయిందన్నారు. అనంతపురం జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చేస్తున్న అక్రమాలపై, వ్యవహార శైలిపై డీఈఓ ను సస్పెండ్ చేసి త్వరితగతిన విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి ఒలంపిక్ జ్యోతిని ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యా సంస్థల పతాకావిష్కరణ గావించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో క్రీడలు విద్యార్థులకు చాలా ముఖ్యమని, మానసిక ఒత్తిడిని జయించడంతోపాటు మానసికో ల్లాసాన్ని కలిగించడానికి క్రీడలు చాలా దోహదం చేస్తాయని అన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులందరూ సెల్ ఫోన్ కు అడిక్ట్ అవుతుండడం వలన ఆటల మీద శ్రద్ధ తగ్గి. మానసిక రుగ్మతలకు గురి అవుతున్నారని , తద్వారా రకరకాల రోగాలు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. వీటిని అధిగమించి చదువు మీద శ్రద్ధ పెంచుకోవడానికి క్రీడలు చాలా చక్కగా ఉపయోగపడతాయని, కావున విద్యార్థులందరూ క్రీడలలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తూ మానసిక రుగ్మతలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలకు ఇంత ప్రాముఖ్యం ఉంది కావున శ్రీ చైతన్య మేనేజ్మెంట్



క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పిల్లలకు చక్కటి క్రీడా కార్యక్రమాలను కూడా నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పథకాలు, బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను,చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, సతీష్ కుమార్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, పీఈటీలు రవిరాజ్,విజయ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ సెలక్షన్స్...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ జూనియర్ కళాశాల అనంతపురంలో స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ లో భాగంగా సెపక్ తక్రా జిల్లా స్థాయి సెలక్షన్స్, మోడరన్ పెంటతలాన్ జిల్లా స్థాయి సెలక్షన్స్ , ఫెన్సింగ్ జిల్లా సెలక్షన్స్ ముగిశాయి. ఇందులో టీం వారు వచ్చేనెల 1వ తేదీన గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు ఈ మూడు సెలక్షన్స్ నందు ఉమ్మడి అనంతపు రం జిల్లా నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీటిని స్కూల్



గేమ్స్ సెక్రటరీలు డి సుగుణమ్మ మురార్జీ యాదవ్ ప్రారంభించారు.

## క్రిస్టియన్ భవన్‌కు రూ.10 కోట్లు కేటాయించడం హర్షణీయం

**– టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిస్టియన్ భవన్‌కు రూ. 10 కోట్ల కేటాయించి పనులు ప్రారంభించాలని ఆదేశాలివ్వడం హర్షనీయమని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ హర్షనీయమని పేర్కొన్నారు. శనివారం ఆయన అనంతపురము అర్బన్ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలో కాలంలో క్రిస్టియన్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమమంత్రి చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు పవిత్ర పుణ్యక్షేత్రము జెరూసలేం యాత్రకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిలించారన్నారు. క్రైస్తవ సమాధుల కు స్థలాలు సరిపోగా క్రైస్తవులు ఇబ్బంది పడకూడదని అధికారులు పరిశీలించి త్వరగా స్థలాలను కేటాయించాలని కలెక్టర్లకు ఆదేశించారన్నారు. పవిత్రమైన తిరుపతి లడ్డు లో జంతు అవశేషాల నుండి తీసిన నెయ్యిని వాడి హిందూ వుల మనోభావాలనుజగన్ రెడ్డి దెబ్బతీశారన్నారు. జగన్‌కి క్రైస్తవుల పట్ల కానీ, హిందువుల పట్ల కానీ గౌరవం విశ్వాసం లేదన్నారు. మత సామరస్యాన్ని కాపాడడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుతాం -ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యపోరాట యోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత హక్కులు, అసమానతలు లేని, దోపిడి లేని సమాజ నిర్మాణం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు సంతోష్‌కుమర్, ఈ.కుళ్లాయిస్వామి పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమర్, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసి దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకు ఉరికంబాడిన ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అన్నారు.అసమానతలు తొలగిపోవాలంటే సోషలిజమే మార్గమని నమ్మి, అందుకోసం యువత పోరాడాలని ఆరోజే కోరారని గుర్తు చేశారు. భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించడమే సరైన నివాళిని యువతకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ ,ధనుజయ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వంశీ ,చందు ,నగర అధ్యక్షు,ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ,ఉమామహేష్ ,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చాందు, శ్రీనివాస్, రాజశేఖర్ ,సురేంద్ర,అభినవ్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా ఎండి నాగభూషణం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ ,బీసీ మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్ )రాష్ట్ర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండి నాగభూషణం శనివారం నియమితులయ్యారు. శనివారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన ఆర్ ఈఎఫ్ కార్యవర్గ సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో ఎండి నాగభూషణంను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామచంద్ర తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఉద్యోగుల రాజ్యాంగబద్ధంగా వచ్చిన హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం పోరాడుతూ మరోవైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ఈ వర్గాల చైతన్యం కోసం నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆర్ఈఎఫ్ రాయలసీమ జిల్లాల అధ్యక్షునిగా పనిచేశానని, ప్రస్తుతం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సభ్యులందరు కలసి ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. రిజర్వేషన్ ఉద్యోగుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ మండలాల్లోనూ కమిటీలు నియమించి సంఘాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బహుజనుల చైతన్యవంతం చేసి రాష్ట్రవ్యాప్తంగా వారిని సంఘటితం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలగొండ రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్, అర్ఈఎఫ్ నాయకులు డాక్టర్ బొడిగొల్ల నాగేశ్వరావు ఉమా శంకర్ ,కుళ్లాయప్ప, నాగన్న, శ్రీకాంత్, నారాయణస్వామి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం...

– అనంతపురము జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు...

– శ్రీనివాస నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన హెూమం...

– నారాయణ నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు సాక్షాత్తు నెలువైన తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి కారణంగా అపవిత్రం కావడంతో ఈ తప్పును ఆదిలోనే గుర్తించలేకపోయినందుకు క్షమించు స్వామి అంటూ జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న విషయం విధితమే. అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన ఈ దీక్షకు జనసేన పార్టీ అనంతపురము జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో శనివారము స్థానిక శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రుత్వికులు సుదర్శన హెూమం, నవగ్రహ హెూమం, నారాయణ హెూమం, ప్రాయశ్చిత్త హెూమం ఇత్యాది పూజ కార్యక్రమాలను ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.భవాని రవికుమార్, రాయలసీమ ప్రాంతీయ మహిళ కన్వీనర్ పెండ్యాల శ్రీలత, హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ... సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కలియుగ దైవం పట్ల భక్తి, హైందవ సంస్కృతి సంప్రదాయాల పట్ల చిత్తశుద్ధి లేని వారిని టిటిడి బోర్డు చైర్మన్లుగా నియమించడంతో ఇలాంటి అపసృతలు చోటుచేసుకున్నాయన్నారు. జరిగిన తప్పిదాన్ని ఒప్పుకుని పశ్చాత్తాప పడకుండా వైసిపి నాయకులు ఎదురుదాడికి దిగడం వారి కుచిత బుద్ధికి నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం కోసం తన ప్రాణాన్నైనా అర్పించేందుకు సిద్ధమని చెప్పిన తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాటలోనే



తామందరం పయనిస్తామని టి.సి.వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనుంజయ్, ఇండ్ల కిరణ్ కుమార్, చొప్ప చంద్ర, సిద్ధూ, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, కుమ్మర మురళి, విశ్వనాథ్, జక్కిరెడ్డి పద్మావతి, నగర సహాయ కార్యదర్శులు వల్లంశెట్టి వెంకటరమణ, నెట్టిగంటి హరీష్, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్, సంతోష్, మధు, చిన్న, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, నాయకులు గుండి శ్రీనివాసులు, మధుసూదన్, పేరూరు శ్రీనివాసులు, ఎంవి శ్రీనివాస్, హిద్దూ, నాగరాజు, ప్రసాద్, గోవర్ధన్, నజీమ్, పెండ్లిమర్రి శీనా, బళ్లారి అనిల్, అనిల్, ఉదయ్, నౌషాద్ పాల్గొన్నారు.

# జగన్‌పై అసత్య ఆరోపణలు మానండి : వైసిపి నాయకులు

మడకశిర, మేజర్ న్యూస్: వైయస్సార్‌సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చేస్తున్న అసత్య ఆరోపణలు తగవని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పూజా కార్యక్రమాలలో భాగంగా శనివారం గౌడనహళ్లి గ్రామంలో బయలు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వైఎస్ఆర్ సీపీ నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ వారు స్వామి వారి కి ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపించామని వారు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయకుండా చంద్రబాబుకు మంచి బుద్ధి ఇచ్చే విధంగా ఆ దేవున్ని ప్రార్థించామని వారు తెలిపారు. ఇప్పటికైనా జగన్ పై అసత్య ప్రచారాలను మాని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి, రాష్ట్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి తోడ్పడాలని వారు తెలిపారు . కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైనప్పటికీ ప్రజలకు



ఇచ్చిన హామీలను అమలు చేయకుండా , ప్రజలను మభ్యపెట్టే విధంగా పాలన సాగిస్తోందని వారు తెలిపారు. ఈ. కార్యక్రమంలో గౌడనహళ్లి సర్పంచ్ పుట్టమ్మ మనమంతరాయప్ప జడ్పిటిసి సరోజమ్మ మూర్తి, మాజీ స్టేట్ డైరెక్టర్ నాగరాజుగౌడ్, ఎంపీటీసీ మాలే రంగప్ప, మాజీ ఎంపీటీసీ వాల్మీకి నరసింహప్ప, కురుబ నర్సే గౌడ్, జి ఆర్ నారాయణ ,మాలేగౌడ్, కిషోర్, నరసింహ , చిరంజీవి ,రవి ,బాలకృష్ణ , అంజినప్ప , నరసింహప్ప వార్డ్ మెంబర్ నరసింహప్ప, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, హనుమంతు, శేషాచలప్ప, గొంగల నాగరాజు ,నౌషద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్ సింగ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు, అమరవీరుడు భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా అల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి నాయకులు పుష్పాంజలి అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐడీఎస్ఓ మాజీ నాయ కులు డి. రాఘవేంద్ర విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ కలలుకన్న దోపిడీ లేని సమజం ఇంకా రాలేదని, విద్యా వ్యాపారీక రణ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పసి పిల్లలు, అమ్మాయిల పై అత్యాచారాలు వంటి సమస్యలు పెరుగుతున్నాయి అని, యువతలో



నైతిక విలువలు పతనం కావడానికి మరియు అత్యాచారాలకు మూల కారణం అశ్లీలత ,మత్తుపదార్థాలు, మద్యం మాదకద్రవ్యాలను కారణం అని వీటిని ప్రభుత్వాలు అరికట్టాలని అన్నారు . భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు, ప్రజలు అందరూ ముందుకు వచ్చి ఐక్యంగా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐడీఎస్ఓ అనంతపురం జిల్లా నాయకులు ఎం.మహేష్ బాబు, నగర అధ్యక్షుడు ఎం. చరణ్ రాజ్ , కార్యదర్శి యస్.చరణ్ తేజ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ నాయకులు యస్.మహమ్మద్, భవ్య, చంద్రిమ, బాబావలీ, వంశీ, శ్రావణి,కార్తీక్,రుద్రేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ, నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించు కొని భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల సమర్పించి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. కార్యక్రమా నికి ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ ,ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు సుంకర రమేష్ హాజరై మాట్లాడుతూ.. భగత్ సింగ్ లాంటి దేశభక్తిని నేటి యువత స్ఫూర్తిని




పునికి పుచ్చుకొని ఆయన స్ఫూర్తిని మీరు కూడా సమాజానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. మీ ప్రవర్తన సమాజం పట్ల ఉండాలని ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదాలు ఇచ్చి సమాజంలో చైతన్యానికి పిడికిలి బిగించిన గొప్ప సామాజిక వాది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎడిషన్ సొసైటీ సభ్యులు జి ప్రసిల్లా జయ బాలాజీ రావు కురుబ మహేంద్ర ధోని ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తేజస్విని భరత్ సాయి సంతోష్ నాయక్ ఎర్రి స్వామి అమృత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బతుకుదెరువు కోసం వలస వచ్చి ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శనివారం భవన నిర్మాణ పని పనిచేస్తూ పై అంతస్తుల నుండి కాలుజారి కింద పడి చనిపోయిన మత్తురాసి ఆంజనేయులు (30) కుటుంబానికి న్యాయం చేయాలని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ని సాకే హరి కోరారు.అనంతరం



బాధితులు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి సాకే హరి విలేకరులతో మాట్లాడారు. పేదరికం తో పొట్ట చేత పట్టుకుని బతుకు దేరువుకై వలస వచ్చిన ఎంతోమంది కార్మికులు వివిధ కారణాలతో అర్ధాతరంగా మృతి చెందడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆరోగ్యాలు,జాగ్రత్తల పట్ల కాంట్రాక్టర్లు బిల్డర్లు శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నారాయణస్వామి.ఎమ్మార్పీఎస్ హరి గోపాల్. ఏరుకుల ప్రజా సంక్షేమ సమితి సాకే చిరంజీవి.ఉమామహేశ్వరి.మైనార్టీ నాయకులు నిషా రమ్మద్.జిలాన్.బేడ బుడగ సంఘం అంజి.భవన నిర్మాణ కార్మిక సంఘం పసులూరు కుమార్. వివిధ ప్రజా, కుల సంఘాల నాయకులు శంకర్.స్వతంత్ర కుమారి. లక్ష్మీదేవి. రామకృష్ణ.ఓబయ్య. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడం మహద్భాగ్యం.. డాక్టర్ నిర్మల మురళి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆకలితో ఉన్న పేదల ఆకలి తీర్చడం మహద్భాగ్యం అని నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి అన్నారు. శనివారం నిత్య సురభి ట్రస్ట్, పుట్టి నిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, వారి సతీమణి సౌజన్య, వారి కుమార్తె పల్లవి పుట్టినరోజును పురస్కరించు కొని స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద దాదాపు



200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, ఓబుళపతి, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకలపల్లిలో వ్యక్తిపై దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఇటుకల పల్లిలో రాజు అనే వ్యక్తిపై అతని వదిన పద్మావతి రోకలిబం డతో దాడి చేసి గాయపరిచింది. గ్రామానికి చెందిన రాజు పై ఒక్కసారిగా రోకలిబండతో దాడి చేయడంతో అతని తలకు తీవ్ర గాయమైంది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108 సహాయంతో తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోనే ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవ మొదలుకుని కుంకుమార్చన, ఆకు పూజ పంచామృతాభిషేకం,మహా నివేదన, పుష్ప అలంకరణ , ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన ట్లు ఆలయ అర్చకులు రామాంజనేయులు,



అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

## అక్రమాలకు పాల్పడిన ప్రిన్సిపల్‌ను
# ప్రోత్సహించిన డీసీవోలను సస్పెండ్ చేయాలి

### – కెవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అవినీతి అక్రమాలకు పాల్పడిన కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ప్రొత్సహించిన డీసీవో ఏ.మురళీకృష్ణలపై సమగ్ర విచారణ విచారణ జరిపి ఇద్దరిని సస్పెన్షన్ విధించాలని కెవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. శనివారం ఆయన కెవిపీఎస్ జిల్లా కమిటి సభ్యులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్కరాయస ముద్రం మండలం కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహణ, పర్యవేక్షణ సంబంధించి శింగనమల బండారు శ్రావణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేసి స్కూలులో జరిగిన అక్రమాలు, నిర్లక్ష్యాన్ని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నివేదికను పంపాలని ఆదేశించడాన్ని స్వాగతీస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి అవినీతిని, అక్రమాలను,పెత్తందారీ పోకడలను నివారించకుండా తన లంచాలు, అలవాట్లు, అవసరాల కోసం వివిధ గురుకుల పాఠశాలలో ఉన్న సిబ్బందిని డీసీవోను ప్రోత్సహించారని విమర్శించారు. వచ్చారు. డిసిఓ అరాచకాలను, తప్పుడు పద్ధతుల గురించి ప్రశ్నించిన దళిత సంఘాలపై దుష్ప్రచారం చేయడం ఆయనకు వెన్నెతో పెట్టిన విద్య, తనకు అడ్డు వస్తున్న వారిపై బెదిరించడం పరిపాటి అన్నారు. తక్షణమే ప్రిన్సిపల్, డీసీవోపై చర్యలు తీసుకుని ఎస్సీ విద్యార్థులకు అంబేద్కర్ గురుకులాల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా చూడాలని ఎమ్మెల్యేను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపీఎస్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేష్, జిల్లా నాయకులు బి.హరి, రాజా, జీవరత్నం, అక్కులప్ప, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగలో పంటకోత ప్రయోగాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం రాచానపల్లి రెవిన్యూ గ్రామంలోని అక్కంపల్లి గ్రామంలో వ్యవసాయాధికారులు శనివారం వేరుశనగ పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ ఆఫీసర్‌గా అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి హాజరై పంటకోత ప్రయోగాలను పరిశీలించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వేరుశనగ పంట కోత ప్రయోగం 5లి5 మి.మీలో పంట కోత తీసి వేరుశనగ కాయలు తూకము వేయగా 1050 గ్రాములుగా వచ్చిందని ఏడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణ అధికారులు యం.శిరీష ,బి.మురళీకృష్ణ,గ్రామ ఉద్యాన సహాయకులు



శివశంకర్ , గామ రైతులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొడ్డం అశోక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పై దోడ్డం అశోక్ సహకారంతో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో చెట్ల యొక్క ప్రాముఖ్య తను, మొక్కలు పెంచాల్సిన ఆవశ్య కతను వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని బాధ్యతను తీసుకొని ఒక మహా వృక్షంగా పెంచాలని, ఉన్న చెట్లను కాపాడు కోవాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథులుగా సర్పంచ్ షబ్బీర్, ఎంఈఓ ఎస్.జిలాన్ భాష, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీధర్ బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ,దొడ్డం మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయ వంతం




అవ్వడానికి కృషి చేసినటువంటి యూత్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఫీల్డ్ అసిస్టెంట్ టైలర్ రామాంజి, సభ్యులు శివ, సులేమాన్, సింహ, నాగార్జున, రేవన్, శివ, కాలేశా, సూరన్న, వంశి, పల్సర్ పవన్ రాజాలను గ్రామ ప్రజలు అభినందించారు.

# సమ్మెలో ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది

### – 80 గ్రామాలకు నీటి సరఫరా బంద్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సుమారు 13 నెలలగా జీతాలు చెల్లించలేదం టూ శుక్రవారం రాత్రి నుండి ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది సమ్మెబాట చేపట్టడంతో సుమారు 80 గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయిం ది. అరకురా వేతనాల తో దుర్భర జీవనం సాగిస్తున్నామని, గత 13 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో సత్యసాయి నీటి సరఫరా కార్మికులతో కలిసి గత నెలలో సుమారు 30 రోజుల పాటు సమ్మె చేయడం జరిగిందన్నారు. ప్రభు త్వం సత్యసాయి కార్మి కులకు సంబంధించి 30 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, 13 నెల లుగా జీతాలు లేక దుర్భర జీవనం సాగిస్తూ విధులు నిర్వహిస్తున్న తమ గోడు ఎవరూ పట్టిం చుకోవడం లేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్, ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తెచ్చిన ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో శుక్రవారం అర్ధరాత్రి నుండి సమ్మె బాట చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక పంప్ హౌస్ వద్ద నిరసన కార్యక్ర మాలు



చేపట్టారు. తక్షణమే తమ అం దాల్సిన జీతాల బకా యిలు చెల్లించాలని, కార్మికులకు అందించే సౌకర్యాలు కల్పించా లని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న కదిరి వాసి

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన ఎం. చంద్ర శేఖర్ ద్రావిడ విశ్వ విద్యాలయం (కుప్పం ) నుండి పిహెచ్డి పూర్తి చేశారు. విశ్వవిద్యా లయం లో బయోటెక్నాలజీ విభాగంలో డాక్టర్ శ్రీ ప్రియ పర్యవేక్షణలో



బాటనీకి సంబంధించి న్యూ ట్రి సూటికల్ యాక్టివిటీ ఆఫ్ సెలెక్టెడ్ ఎతినో బొటానికల్ నాస్ట్రంమ్ ఆఫ్ రాయలసీమ డిస్ట్రిక్ట్ కు పరిశోధన భావించి డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చంద్రశేఖర్ కర్ణాటకలోని ఓ ప్రైవేటు కళాశాలలో అధ్యాప కులుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన ఆయనను పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

# మైనా స్వామికి పర్యాటక శాఖ ఉత్తమ ప్రచార అవార్డు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకల్లో చరిత్రకారుడు మైనాస్వామి తన ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్ ఆఫ్ విజయనగర–లేపాక్షి ఆంగ్ల పుస్తకానికి ఉత్తమ ప్రచార అవార్డును విజయవాడలో అందుకున్నారు. ఈ సందర్భంగా మైనాస్వామి మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక వైభవానికి ప్రతీక "లేపాక్షి" పుస్తకాన్ని మొదటి ప్రచురణ తెలుగు భాషలో వచ్చింది. లేపాక్షి పుస్తకానికి పాఠకుల నుంచి మంచి ఆదరణ లభించింది. అనంతరం



లేపాక్షి పుస్తకాన్ని కన్నడ మరియు ఆంగ్లంలో గత సంవత్సరం ప్రజల ముందుకు వచ్చింది. కన్నడ పుస్తకాన్ని బెంగళూరులో మరియు ఆంగ్ల పుస్తకాన్ని ఢిల్లీలో విడుదల చేయడం జరిగిందని చారిత్రకారుడు మరియు పుస్తక రచయిత మైనాస్వామి తెలిపారు. ఈ సంవత్సరం జనవరిలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ లేపాక్షి ఆలయానికి విచ్చేసినప్పుడు మైనాస్వామిని వ్యాఖ్యాతగా ఉండి ఆలయ శిల్పకలను మరియు తైలవరణ చిత్రాలను వివరించారు. ఈ పుస్తకాలు ప్రచురణ చేసిన సందర్భంగా పర్యాటకశాఖ ఆంగ్లంలో మంచి ప్రచారణ గా గుర్తించి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఆయనకు అవార్డును అందజేశారు.

# ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకుల ఆగడాలను అరికట్టండి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వెలుపల ఉన్న ప్రైవేటు అంబులెన్స్ ఆగడాలను పూర్తిగా అరికట్టాలని ఎమ్మార్పీఎస్ రమేష్, నారాయణరెడ్డి లు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ను కలిసి వినతి పత్రాన్ని



సమర్పించారు. ఇష్టాను సారంగా రేట్లు అనిపించి కొత్త కొత్త నిబంధనలతో రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అనంతపురంలో మాత్రమే అంబులెన్స్ వ్యవస్థ కొనసాగుతోందని దీని ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారం టూ తెలిపారు. వారి ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోయాయని ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మంత్రి సత్యకుమారును కలిసి విన్నవించమని తెలిపారు. వారి ఆగడాలను పూర్తిగా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ శివకుమార్ పాల్గొన్నారు.

# విజయదశమి శరన్నవరాత్రులను వైభవంగా జరుపుకుందాం

### – లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమా నందన్

**హిందూపురం మేజర్ న్యూస్:** విజయదశమి శరన్నవరాత్రులను లేపాక్షిలో అంగరంగ వైభవంగా జరుపుకుందామని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. లేపాక్షి ఆలయంలో విజయదశమి శరన్నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించాలని దృఢ సంకల్పంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయాలని శనివారం పోలీస్ శాఖ అధికారులకు లేపాక్షి ఆలయ చైర్మన్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో శనివారం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ సీఐ జనార్ధన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి ఆలయంలో త్వరలో జరిగే విజయదశమి శరన్నవరాత్రుల కార్యక్రమానికి ఆహ్వానించి, భక్తులు రద్దీ సందర్భంగా ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని రమానందన్ సిఐకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమం జరుపడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటా యని సీఐ తెలియజేసారు. అదేవిధంగా లేపాక్షి మండలం పోలీస్ స్టేషన్‌లో శనివారం నూతనంగా ఎస్సైగా భాద్యత లు చేపట్టిన ఎస్సై నరేంద్ర ని రమానందన్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ను విజయ దశమి శరన్నవరాత్రుల కార్యక్రమానికి



ఆహ్వానించి, భక్తులు రద్దీ సందర్భంగా ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో
# భాగస్వామ్యం కావటం అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్:ప్రభుత్వ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావటం చాలా సంతోషమని, అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుంతకల్ రెవిన్యూ డివిజన్ నుంచి 770 మంది రెడ్ క్రాస్ సభ్యులుగా చేరడం జరగగా, రెడ్ క్రాస్ సభ్యత్వంకు సంబంధించిన సభ్యత్వ రసీదులు, సభ్యత్వ రుసుము అక్షరాలా 1,85,900 రూపాయలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులకు గుంతకల్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి అందజేయడం జరిగింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్ కార్యకలాపాలను, సేవా కార్యక్రమాలను అనంతపురం జిల్లాలో బలోపేతం చేయాలని, దానికి అనుగుణముగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అందరు రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు అయిన డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వారు ఇచ్చిన పిలుపు మేరకు గుంతకల్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 770 మంది రెవెన్యూ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవటం జరిగినది. ఇందులో గుత్తి సిడిపిఒ ద్వారా 439 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది. గుంతకల్లు డివిజన్ లో 331 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించి 3,20,150 రూపాయల చెక్కును ఆగస్టు నెల 7వ తేదీన జిల్లా కలెక్టర్ అందించడం జరగగా, శనివారం రోజు మిగిలిన 1,85,900 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులకు గుంతకల్లు ఆర్డీవో అందించారు. మొత్తం 369 మంది రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్లుకు, 401 మంది లైఫ్ అసోసియేట్ మెంబర్లుగా సభ్యత్వం నమోదు కావడం జరగగా, మొత్తం ఇప్పటివరకు 5,06,150 రూపాయలను రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందించడం జరిగింది. ఈ సందర్భముగా రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న గుంతకల్ ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ప్రత్యేకముగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండలం స్థానిక కోగిర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏపిఆర్ఎస్ కొడిగిన హళ్లి లో జరిగినటువంటి వాలీబాల్ పోటీలలో రొద్దం మండలం కోగిర ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారని ప్రధానోపాధ్యాయుడు యస్.నారాయణ రెడ్డి తెలిపారు. ఇందులో బిపి గోపీచంద్ విద్యార్థి యొక్క ఆట తీరును బాగా చూసి ఈ విద్యార్థిని జిల్లా స్థాయి పోటీలకు కు ఎంపిక చేశారని వ్యాయామ ఉపాధ్యాయిని శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశులు, పోతులయ్య, జాబిలి చాంద్ బాషా, రమేష్, హసీన, రామంజినేయులు, ఆది తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధ రైతుపై దాడికి పాల్పడిన సీఐపై చర్యలు తీసుకోండి

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పామిడిలో వృద్ధ రైతుపై దాడికి పాల్పడిన సీఐయుగంధర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేమనారాయణ, మహదేవులు డిమాండ్ చేశారు. శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ అన్నదాతలపై ప్రభుత్వ అధికారులు పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం మాని రైతాంగం పట్ల వినయ విధేయతలు చూపించాలని ఢిల్లీలోనా రైతులపై దాడులు గల్లీలోనా రైతులపై దాడులు రైతులపై దాడులు చేయడానికి పోలీసులు పేటెంట్ తెచ్చుకున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్యసాయి జిల్లా సమితి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## నూతన బోరు మోటారు ఏర్పాటు

**తీరిన తాగునీటి సమస్య.. ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు**



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని ద్వారనాల గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడింది. విషయాన్ని ఎమ్మెల్యేకి ఎందుకంటే వెంకట్ ప్రసాద్ దృష్టికి తెదేపా బూత్ కన్వీనర్ నరసింహులు (చిన్నోడు) తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం తెదేపా బూత్ కన్వీనర్ నరసింహులు (చిన్నోడు) ఆధ్వర్యంలో గ్రామంలోని దాదా పు 50 కుటుంబాలకు తాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేశారు. నూతన బోరు మోటర్ ను పంచాయతీ నిధు లు నుండి ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లక్ష్మీదేవి భర్త ఉత్తప్ప తెలిపారు. దీంతో గ్రామస్తులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై గోపి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా శనివారం మండలం లోని ఆటో డ్రైవర్లందరిని సమావేశపరిచి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ గోపి సూచిం చారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రతా సూత్రా లను ఖచ్చితంగా పాటించాలని సూచించి, పరిమితికి మించి ప్రయాణికులను, ప్రతి డ్రైవర్ యూనిఫామ్‌తో పా టు, అన్ని రకాల రికార్డులను కలిగి ఉండాలన్నారు. అనం తరం ఆటోలకు సీరియల్ నంబర్లు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి మండల పూజ

**– 3వేల మందికి అన్నదానం చేసిన డాక్టర్ ముక్తియార్ బాష**



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని భీమ్లా నాయక్ తండా లో వెలసిన శ్రీ అభయ వీరాంజనేయ స్వామి దేవస్థానం నం దు శని వారం మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు, హోమం కార్యక్రమా లను వేద పండితులు అభిషేకాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర మండలాల నుంచి వచ్చిన భక్తాదులకు డాక్టర్ ముక్తియార్ బాషా ఆధ్వర్యంలో యువ సైన్యం 3000 మందికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తా దులు, ముక్తీయార్ భాష యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత ఇంటి కల నిజం చేస్తాం : ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. శనివారం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో పుట్టపర్తి అర్బన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి లేఅవుట్ లో ఏర్పాటుచేసిన గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డిఈ వెంకట రమణ రెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఇల్లు మన గౌరవం అనే నినాదంతో గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 16,701 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 2528 ఇళ్ళు నిర్మాణం కూడా పూర్తి చేయలేదన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1347 ఇల్లు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం 340 పునాదులు దశలో ఉన్నాయన్నారు. బ్రాహ్మణపల్లి లేఔట్ లో ఇప్పటివరకు




పైకప్పు వేసుకున్న లబ్ధిదారులు వచ్చేనెల చివరినాటికి పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి మనిషికి సొంతింటి కలను నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేఅవుట్ లో వివిధ దశలో ఉన్న ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలని, అలా చేసుకోని పక్షంలో కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోతాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. సమ స్యలు ఎన్ని ఉన్నా పక్కనపెట్టి వెంటనే ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. మార్చి 2025 తర్వాత పెంచడం కానీ బిల్లులు చెల్లించడం వంటివి జరగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంజూరు ఇంటి యొక్క నమూనాను గృహ నిర్మాణ సంస్థ ద్వారా అవగాహన కల్పించబడుతుం దన్నారు. సిమెంటు, ఇసుక, స్టీలు అవసరమైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ద్వారా పంపిణీ చేయుటకు అవకాశం ఉందని దశల వారీగా నిర్మాణం పూర్తయిన ఇళ్లకు ఆయా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ కమ్యూనిటీ సెక్రటరీ ద్వారా జియో టాకింగ్ చేసి పేమెంట్ కొరకు ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుం దన్నారు. బ్రాహ్మణపల్లి లేఅవుట్ లో, 1542 ఇల్లు మంజూరు కాగా ఇందులో 302 బిబిఎల్ దశలో ఉన్నాయన్నారు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను ఆయా లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంభించుకొని పూర్తి చేసుకోవాలని,ఉగాది పండుగ నాటికి ప్రతి ఒక్కరు వారి సొంత ఇంటిలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గృహ నిర్మాణ పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేఅవుట్ లో అవసరమైన మేరకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు. అధికారులు ప్రజలకు జవాబు దారిగా అంకితభావంతో నిజాయితీగా సేవలు అందించాలని సూచించారు. సమస్యల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయంకు వచ్చినప్పుడు వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ,పుడా మాజీ ఛైర్మన్ సుధాకర్,మాజీ ఎంపీపీ రాములమ్మ, మైనార్టీ నాయకుడు రఫీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** :క్రీడల ద్వారా మానసిక శారీరక దృఢత్వంతో పాటు లక్ష సాధన, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన ప్రీవియస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక పీవీఎస్ లో నిర్వహించిన అభినం దన సభలో పాఠశాల చైర్మన్ పివిఎస్ చౌదరి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగిన చదువు తోపాటు వారికి అభిరుచి కలిగిన క్రీడలలోను శిక్షణ పొంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నా రు. పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం క్రీడలకు సంబంధించి ఆధునిక సౌకర్యాలు శిక్షణ అందిస్తున్నా మన్నారు. స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థు లను ఘనంగా సత్కరించి అభినం దించారు. జిల్లా స్థాయి కి పోటీలకు ఎంపికైన విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ ద్వారా దేశ స్థాయి క్రీడలలో విజయం సాధించి తమ తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తేవా లన్నారు. కోకో



క్రీడా విభాగంలో జిల్లా జట్టుకి ఎంపికైన రమ్యశ్రీ, మహిత, నవ్య, అండర్ 17 కోకో బాలుర విభాగం లో సునీల్ కుమార్, నరేష్, జితేంద్ర, వరు ణ్ కుమార్, అండర్ 14 బాలుర విభాగం లో హర్షవర్ధన్, మధు సూదన్, యశ్వంత్, ప్రశాంత్, రోహిత్ అండర్ 14 చదరంగ విభాగంలో కౌశిక్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

# ప్రతి మహిళ రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి

## - ఏరియా కోఆర్డినేటర్ రామ్మోహన్

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్, ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అందించే రుణాలను ప్రతి మహిళ సద్వి నియోగం చేసుకో వాలని ఏరియా కోఆర్డినేటర్ రామ్మో హన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో పల్లవి మండల, సమైక్య 21వ వార్షికోత్సవం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహి ళా సంఘాలు ద్వారా తీసుకున్న అన్ని రకాల రుణాలను సద్వి నియోగం చేసుకొని అభివృద్ధి చెంది, సకా లంలో తిరిగి చెల్లించి ఆదర్శంగా నిలవాలని ఆయన మహిళా సంఘం సభ్యులకు సూచించారు. మండ లంలోని 36 మహిళా సంఘాల సభ్యుల హాజరయ్యి నూతన మహిళా సంఘం కమిటీ అధ్యక్ష, కార్య దర్శులను ఎంపిక చేసుకోవడం మంచి సంప్రదాయమన్నారు. ఈ



కార్యక్రమంలో ఏపీఎం రమణప్ప, ఐకెపి సిబ్బంది, మహి ళా సంఘం ప్రతిని ధులు, ఇతరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన వృద్ధుడిపై కఠిన చర్యలు : ఎమ్మెల్యే

**బుక్కరాయసముద్రం (పుట్లూరు )మేజర్ న్యూస్** : మండలం పరిధిలోని శనగలగూడూరు గ్రామంలో 11 ఏళ్ల బాలిక పై 70 ఏళ్ల వ్యక్తి అత్యాచారయత్నం సంఘటన పై ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఆ గ్రామానికి వెళ్లి బాధిత బాలికను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ మాట్లాడుతూ అభంశుభం తెలియని చిన్నారులపై అత్యాచార ఘటనలు బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం బాలికల, మహిళల రక్షణ కోసం ఎన్నో రక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ గ్రామంలో 11 ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం సమయంలో బాలిక కేకలు వేయడంతో గ్రామస్తులు వెంటనే వచ్చి,వ్యక్తికి దేహశుద్ధి చేసి,పోలీసులకు అప్పగించారన్నారు .24 గంటల్లోనే పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని శ్రావణి



కోరారు.ఎవరైనా సరే ఇలాంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,కఠిన చర్చలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. బాలికను ఎమ్మెల్యే పరామర్శించారు.

# గైడ్ విరూపన్నకు ఘనంగా సన్మానం

హిందూపురం మేజర్ న్యూస్:- ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రమైన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి వారి దేవాలయంలో ఎన్నో సంవత్సరాలుగా ఆలయ విశిష్టతను పర్యాటకులకు తెలియజేసే దేవాలయ గైడ్ విరుపన్న కి రాష్ట్ర పర్యాటక ఉత్తమ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా శనివారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ మన దేవాలయంలోని గైడ్ కి ఈ ఘనత దక్కడం ఎంతో సంతోషం దాయకం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ, మల్లికార్జున పాల్గొన్నారు.



# విజయవాడ కనకదుర్గ ఆలయంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి పూజలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కలయుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి భ్రష్టు పట్టించిన వారిని శిక్షించాలని... జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి వేడుకున్నారు. శనివారం విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో దైవస్మరణ చేశారు. జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు జయరాం రెడ్డి పేర్కొన్నారు.





# కోనఉప్పలపాడులో 'మన ఇల్లు మన గౌరవం'

**యాడికి, మేజర్ న్యూస్** : మండల పరిధి కోనప్పలపాడు గ్రామ సచివాలయము నందు శనివారం సర్పంచ్ రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమును ఉద్దేశించి ప్రత్యేక అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ దశలలో ఉన్న ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని, ప్రత్యేకంగా ప్రభుత్వము అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము, సచివాలయ సిబ్బంది కమలేష్, మా భాష, గ్రామస్తులు రామాంజనేయులు, గాంధీ రామకృష్ణ, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు జడ్జిని కలిసిన సత్యసాయి ఎస్పీ వి. రత్న

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర హైకోర్టు జడ్జ్ కే శ్రీనివాసరెడ్డి ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ శనివారం అనంతపురంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు.



# సాయిబాబా ఆలయంలో వైసిపి నాయకుల ప్రత్యేక పూజలు



తనకల్లు, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ నాయకుల ఆదేశాల మేరకు శని వారం మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా గుడిలో మండల వైఎస్సార్సీపీ నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు పవిత్ర తను రాజకీయ చేయ డం హేమమైన చర్య అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరుమలకు రాకుండా, వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకోకుండా అడ్డు కున్న మా నాయ కుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని మొక్కు కున్నట్లు తెలిపారు. తనకల్లు మండలం మండల వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# నా బాధ్యతగా పనిచేసి.. ప్రజలకు సేవలందిస్తా..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మారుమూల గ్రామం లో గిరిజన కుటుం బంలో జన్మించిన నేను, తెలుగుదేశం పార్టీ, ద్వారా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తన మీద నమ్మ కంతో తనకు కేటా యించి నందుకు, నా బాధ్యతను గుర్తెరిగి, తెలుగుదేశం పార్టీకి మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు సేవలందిస్తానని ఎస్టీ, అర్బన్ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కాలే నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఖాద్రి హోటల్ యజమాని మదన్ రెడ్డి, నా చిన్ననాటి స్నేహితులు నాకు సత్కారం చేసినందుకు వారికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి గొంతు కునై నిరంతరము శ్రమిస్తానని పేర్కొ న్నారు. చిన్న వయసు లో తనపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినం దుకు పార్టీ పట్ల, పార్టీ పెద్దల పట్ల, కృతజ్ఞ తగా ఉంటానని చెప్పారు. అనంతరం చిన్ననాటి మిత్రులు ఆయనకు శాలువా తో ఘనంగా సన్మానించా రు. అలాగే ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి ని, సీనియర్ పాత్రికే యులు, ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు వసంతం భుజంగారావుకి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామికి
# 101 టెంకాయలు సమర్పించిన వైసిపి నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అసత్య ఆరోపాలపై బాబు పాలనపై ప్రక్షాళన చేస్తూ రాష్ట్రంలోని దేవాలయాలలో మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించాలని పిలుపు నివ్వడంతో అందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి సూచనల మేరకు గుంతకల్లు పట్టణం రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకప్ప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని, వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, మైమన్ లు హాజరై దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 101 టెంకాయలు కొడుతూ ప్రక్షాలను చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీ నమో వెంకటరేశ్వరాయ భారతదేశంలోనే కాదు ప్రపంచంలో కోట్లాదిమంది హిందువులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీ దేవాదిదేవుడు అయినటువంటి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామిని 40 సంవత్సరాలు అనుభవం ఉన్న నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు అప్రతిష్ట పాలు చేసే విధంగా ఉన్నాయని, వాటిలో వాస్తవాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తూ ఎంతోమంది హిందువులు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని కల్తీ గనుక జరిగి ఉంటే ఎవరి హయాంలో జరిగిందన్న విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకోవాలని అలా కాకుండా ఏనాడు కూడా హిందూ దేవాలయాలకు వ్యతిరేకంగా లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డిపై అబాండాలు వేయడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్పర్సన్ లు ఎన్ భవాని, వై నైరుతి రెడ్డి పాల్గొన్నారు.

నైరుతి రెడ్డి మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై ఇలాంటి ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు అని తర్వాత సిట్ తో ఎంక్వయిరీ చేయిస్తున్నా మని చెప్పడం సిట్ అనే సంస్థ రాష్ట్రం ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని అలా కాకుండా కేంద్రం సిబిఐ తో కానీ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో గాని ఎంక్వయిరీ చేయించాలని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే లేక రాసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే మరోసారి తెలియజేస్తున్నాం సిబిఐ తో ఎంక్వయిరీ చేసి కోట్లాదిమంది వెంకటేశ్వర స్వామి భక్తుల్లో ఉన్నటువంటి అపోహాలు తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ ఇప్పటికైనా చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాడు పూర్వ విద్యార్థి...
# నేడు రాష్ట్ర కార్యదర్శి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకనాడు చదువుకుని నేడు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన జి పాతిరెడ్డిని పాఠశాల సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్నేహితుల ఆధ్వర్యంలో శనివారం అభినం దన సభ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంపాదకులు నరేష్ కుమార్ మాట్లాడుతూ పాతిరెడ్డి వ్యక్తిత్వం, కఠోర శ్రమ అంకితభావంతో ఫెడరేషన్ లో ఉన్నత స్థానానికి ఎదిగాడని కొనియాడారు. ఈ సందర్భంగా జి పాతిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి మరియు సంఘ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పూర్వ విద్యార్థుల మిత్రబృందం తరపున పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కు దాటిన ప్రతి విద్యార్థికి రూ.2000లు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి కి పూల మాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణప్ప, గ్రామ సర్పంచ్ పెద్దన్న, ప్రభాకర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ రాధాకృష్ణ, పూర్వ విద్యార్థులు నీలకంఠారెడ్డి, రామకృష్ణ, నాగరాజు, నాగిరెడ్డి, రామ్మోహన్, టీపు, రామాంజినేయులు, లక్ష్మనాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మనుషుల్ని చంపగలరేమో కానీ వారి
# ఆశయాలను చంపలేరు... భగత్ సింగ్
### మహిళలకు రక్షణ కల్పించాలి ప్రత్యేక చట్టాలు అమలుపరచాలి - ఏఐఎస్ఎఫ్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూటౌన్ సీఐ మస్తాన్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి వినోద్, వెంకట్ నాయక్, కోశాధికారి అఖిల్ పాఠశాల ఉపాధ్యాయురాలు జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అదేవిధంగా ఉరికంబాన్ని చిరునవ్వుతో నవ్వి ఉరితాడును పూలు మాలగా ధరించి భారతదేశంలో ఉండే ప్రతి యువతకు ఆదర్శంగా ఉన్న యువకిషోరం జయంతి సందర్భంగా ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు యూటీజింగ్ ర్యాగింగ్ ను అరికట్టాలని విద్యార్థులకు అవగాహన రావాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వరంలో ఆవాహన సదస్సును నిర్వహించడం జరిగింది. మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా 77 సంవత్సరాలు అవుతున్న గాని ఇప్పటికి కూడా మహిళలకు రక్షణ లేని పరిస్థితి దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ నిజంగా మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు అగత్యాలు పైన మాట్లాడే రాజకీయ నాయకత్వం లేకపోవడం చాలా సిగ్గుచేటు. 1947 నుంచి ఇప్పటివరకు కూడా మహిళలకు రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా భగత్ సింగ్ వారసులైనటువంటి యువతి యువకులు వాళ్ళ రోడ్లమీద వస్తున్నారే గాని రాజకీయ పార్టీ నాయకత్వం మాత్రం నోరు మెదపడం లేదు బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలో వచ్చిన గాని మహిళలకు రక్షణ లేని పరిస్థితి మహిళలకు రక్షణ కల్పించని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే కాబట్టి ప్రభుత్వాలు ఆలోచించి దేశంలో ఉన్నటువంటి మహిళలకు రక్షణ కల్పించాలని, అదేవిధంగా మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలుపరచాలని కోరడం జరిగింది. అదేవిధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో అందరు చదివి మంచి స్థాయిలో ఎదగాలి నీ విద్యార్థులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి రోహిత్, శివమణి పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్, పట్టణ కార్యవర్గ సభ్యులు శమీర్, పట్టణ నాయకులు మస్తాన్, అనిల్, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే
# ఎరువులు, విత్తనాలు అమ్మాలి
### ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఏవో శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అమ్మాలని, అలా కాకుండా అధిక ధరలకు విక్రయాలు జరిపి రైతులను మోసగిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఎరువుల దుకాణం నిర్వాహకులను హెచ్చరించారు. శనివారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి శుభకర తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయాలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ధరలు, విక్రయాలకు సంబంధించి రికార్డుల్లో నమోదైన బిల్లుల వివరాలను పరిశీలించారు. ఇందులో భాగంగా కొన్ని నమూనాలను పరీక్షల నిమిత్తం అనంతపురం ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు.

**ఈ పంట నమోదు పరిశీలన :** మండలంలోని రాచర్ల, చిన్న ముష్టూరు గ్రామాలకు చెందిన పొలాలను సూపర్ చెక్ లో భాగంగా ఏవో శుభకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ సిబ్బంది నమోదు చేసిన ఈ పంట నమోదు వివరాలను పునః పరిశీలన చేశారు. రైతు వివరాలు, పొలాల్లో సాగైనా పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు చిక్కన్న, రైతులు పాల్గొన్నారు.

# పెన్నహోబిలంలో ఇక నుంచి భక్తులకు ఉచిత ప్రసాద వితరణ
### ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఇక నుంచి ప్రతి శనివారం ఉచిత ప్రసాద వితరణ అందుబాటులో ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. శనివారం ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆలయ సిబ్బందితో కలిసి భక్తులకు స్వామి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇకనుంచి ప్రతి శనివారం స్వామి దర్శనార్థం వచ్చిన భక్త జనానికి నాణ్యమైన, రుచితో కూడిన ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లీలా వతమ్మ, దీపక్, రామకృష్ణ, దండా వెంకటేశులు, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : పిడిఎస్‌యు మల్లెల ప్రసాద్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల పరిధిలోని కె. కొత్తపల్లి గ్రామం నందు పీడీ.ఎస్.యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 27న జన్మించిన భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశభక్తిని అణువణున నింపుకొని దేశ స్వాతంత్రం కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని అన్నారు. వలస పాలకులు జరిపిన జలియన్‌వాలాబాగ్ మారణకాండ ఆయన్ను 12 సంవత్సరాల ప్రాయంలోనే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఆ సంఘటన భగత్ సింగ్ ను ఆలోచింప చేసిందని గుర్తు చేశారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో కరపత్రాలు విసిరి పొగ బాంబులు వేసి విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ పారిపోకుండా పోలీసులకు దొరికిపోయారు. తరువాత భగత్ సింగ్ కు ఆయన సహచరులైన సుఖదేవ్, రాజ్ గురులకు మరణశిక్షను విధించటం జరిగిందని, మరణశిక్షను 1931వ సంవత్సరం మార్చి 23వ తేదీన లాహెూర్ జైలులో అమలు చేశారని అన్నారు. ఈ విధంగా భగత్ సింగ్ తన 23ఏళ్ల జీవితకాలంలో భగత్ సింగ్ చేసిన పోరాటం, చూపిన తెగువ, పట్టుదల, సమాజం పట్ల ప్రేమా, బాధ్యతలు వంటి అంశాలు నేటి యువతకు ఎంత స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, పీడీ.ఎస్.యూ నాయకులు శ్యామ్ ప్రసాద్, భరణి, చిన్న, వరుణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు మైనర్లను జె.జె.బోర్డు ముందు హాజరు పరచిన పోలీసులు

**– 7 తులాల బంగారు సహా మొత్తం రూ. 6 లక్షలు విలువచేసే వస్తువుల స్వాధీనం – అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** చట్టంతో విభేదించబడిన ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకుని జె.జె.బోర్డు ముందు నాల్గవ పట్టణ పోలీసులు ఈరోజు హాజరు పెట్టారని అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు తెలిపారు. వీరి నుండీ సుమారు 7 తులాల బంగారు కడ్డీ, నేరాలకు ఉపయోగించే రెండు ఇనుప రాడ్లు, టార్చి లైట్, ఒక పల్సర్ బైకు, ఒక ఐఫోన్ మరియు నికాన్ కెమెరా బ్యాటరీ మరియు ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 6 లక్షలు ఉంటుంది.



## కేసు పూర్వాపరాలు

నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి చెందిన ఈ ఇద్దరు ఈ సంవత్సరం ఆగస్ట్ నెల చివరి వారంలో స్థానిక తపోవనం సమీపములోని ఓ ఇంటి తాళాలను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బంగారు మరియు వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అదేవిధంగా... స్థానిక చంద్రబాబు కొట్టాలలోని ఓ ఫోటో స్టుడియో షట్టర్ ను ఇనుపరాడ్లతో పగలగొట్టి, అందులోనున్న ఒక నికాన్ కెమెరా ను, బ్యాటరీ, ఇతర సామాగ్రిని మరియు పామిడిలో ఓ మెడికల్ స్టోర్ నందు షట్టర్ పగలగొట్టి అందులో నున్న సిగరెట్ ప్యాకెట్లు, ఎలెక్ట్రిక్ స్టాటర్ పెట్టె నగదును, దొంగలించుకెళ్లారు.

## అదుపులోకి తీసుకొన్న వారి వివరాలు:

అనంతపురము టౌన్, రవి పెట్రోల్ బంకు సమీపములో నంద్యాల జిల్లా, డోన్ కి చెందిన వరుస ఇంటి దొంగతనాలకి అలవాటుపడిన ఈ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు గంజాయి, మద్యం తాగుడుకి అలవాటుపడి వారి తల్లిదండ్రుల ప్రేరేపితం వలన మరియు వారికి బైకు, సెల్ ఫోన్లు పై మోజు ఉన్నందున, వాటికి కొనడానికి మరియు జల్సాలకి ఈ నేరాలు చేసి, దొంగలించిన ఆభరణాలను వారి తల్లిదండ్రులకి ఇవ్వగా, వారు వాటిని కరిగించి అందులో వచ్చిన డబ్బులకు కొంత ఇక్కడ పట్టుబడిన వీరు జల్సాలు చేయడానికి దొంగ సొమ్మును వినియోగిస్తున్నట్లు వెల్లడయ్యింది.

## ప్రశంస

అనంతపురము డీఎస్పీ శ్రీనివాస రావు పర్యవేక్షణలో... అనంతపురము 4వ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ . సాయినాథ్, ఎస్ ఐ రాంప్రసాద్, సిబ్బంది రవి, శివయ్య, నాగరాజు, రామంజి, చౌరెడ్డి బృందాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం తయారు చేసే లడ్డులో జరిగిన లోబోయిష్టమైన కార్యక్రమానికి నిరసనగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు రత్నమయ్య కార్యదర్శి రమణబాబు, విశ్వనాథ శెట్టి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఒకటో తేదీన సప్తగిరి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీలో హిందూ మత పెద్దలు, గురువులు, దానోపాటు ప్రతి హిందువు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పనస పత్రాలు కలెక్టర్లు ద్వారా గవర్నర్. కు అందే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో జరిగిన ఘోరమైన తప్పిదముకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# జూదరుల అరెస్ట్

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటూరు గ్రామ శివా రులో శనివారం జూదం ఆడుతు న్నారని సమాచారం రావడంతో ఎస్ఐ గోపీనాథ్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడులలో 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.10,165 నగదు స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. పట్టుబడిన జూద రులపై వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపీనాథ్ తెలిపారు.

# వ్యవసాయ కార్యాలయంలో చోరీ

## – పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏవో

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్ప డినట్లు వ్యవసాయ అధికారి వెంకటర మణాచారి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు .. శుక్రవారం తాము విధులు ముగించుకొని, కార్యాలయానికి తాళం వేసి వెళ్లినట్లు తెలిపారు. తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి కార్యాలయం షట్టర్ కు వేసిన తాళాలు పగులగొట్టి, ఎల్ ఈ డి టీవీ దొంగలించినట్లు ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. దీని విలువ సుమారు 40 వేలు చేస్తుందని తెలిపారు. వ్యవసాయాధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకట్ నారాయణ తెలిపారు.